జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :200 పేజీలు 8 వెల : 5 ఆదివారం 10 మే 2026

ఎపిలో పలువురు ఐఎఎస్‌ల బదిలీలు

2లో..

ఎట్టకేలకు తమిళనాడు ఉత్కంఠకు తెర

తమిళనాడు కొత్త సిఎంగా విజయ్

2లో..

- విజయ్‌ను నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు
- నేడు పది గంటలకు సిఎంగా విజయ్ ప్రమాణం
- మద్దతు లేఖలు సమర్పణ..గంటన్నరకు పైగా చర్చలు
- గవరనర్ లేఖతో బయటకు వచ్చిన టివికె అధినేత
- 13లోగా మెజార్టీ నిరూపించుకోవాలని గవర్నర్ సూచన
- ప్రభుత్వానికి బయటనుంచి మద్దతుకు చిన్న పార్టీల నిర్ణయం

'మేం ప్రభుత్వంలో చేరబోం. వెలుపలి నుంచే మద్దతు ఇస్తాం. భవిష్యత్‌లో ప్రభుత్వంలో భాగం అవుతామా లేదా..? అన్నది చెప్పలేం. రాష్ట్రపతి పాలనను నివారించేందుకు, ప్రజల తీర్పును నెరవేరేలా చేసేందుకు ప్రభుత్వ ఏర్పాటులో భాగం అవుతున్నాం' అని వీసీకే చీఫ్ తిరుమావళవన్ మీడియాకు వెల్లడించారు. తాము ఇప్పటికీ డీఎంకే నేతృత్వంలోని కూటమిలోనే ఉన్నామని వీసీకే, ఐయూఎంఎల్ వెల్లడించడం గమనార్హం.

ఆగస్టు కోటా
తిరుమల సేవా టిక్కెట్లు

18న విడుదల చేయనున్న టిటిడి

తిరుమల: తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలైన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన ఆగస్టు నెల కోటాను తితిదే ఈ నెల 18న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల రిజిస్ట్రేషన్ కోసం 20న ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లాటరీలో ఎంపికైన భక్తులు ఈ నెల 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నంలోపు సొమ్ము చెల్లిస్తే టికెట్లు మంజూరవుతాయి. 21న ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా టికెట్లు విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా మధ్యాహ్నం 3 గంటలకు విడుదలవుతుంది. 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణం కోటా, 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శన కోటా అందుబాటులో ఉంటుంది. మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన కోటా విడుదలవుతుంది. 25న ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశ దర్శనం రూ.300 టికెట్ల కోటా, మధ్యాహ్నం 3 గంటలకు అ÷-దదె గదుల బుకింగ్ కోటా విడుదల చేస్తారు. భక్తులు వెబ్‌సైట్‌లో సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని తితిదే సూచించింది.

పర్యాటకులకు కనువిందు
కైలాసగిరిపై త్రిశూల్ ప్రారంభం

విశాఖపట్నం: విశాఖ కైలాసగిరికి అదనపు ఆకర్షణ వచ్చింది. పర్యాటకులకు విందుచేసేలా తీర్చిదిద్దారు. పర్యాటకులను ఆకట్టుకునేలా విశాఖలోని కైలాసగిరిపై రూ.3 కోట్లతో చేపట్టిన 'త్రిశూల్ ప్రాజెక్టు'ను మంత్రులు నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, విశాఖ ఎంపీ శ్రీభరత్ ప్రారంభించారు. ఇందులో భాగంగా భారీ త్రిశూలాన్ని ఏర్పాటు చేశారు. తుపాన్లు, ప్రచండ గాలులనూ తట్టుకునేలా దీన్ని నిర్మించారు. త్రిశూలం పొడవు 65 అడుగులైతే... అందులో ధమరుకం 10 అడుగుల ఎత్తు, 18 అడుగుల వెడల్పు ఉంది. నగరంలో వివిధ ప్రాంతాల నుంచి కూడా కనిపించేలా ఎత్తయిన కొండపై నిర్మించడమేగాక.. త్రిశూలం వెలుగులు విరజిమ్మేలా లోపల ఎల్ఈడీ దీపాలు అమర్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణు కుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల శ్రీనివాస్, లోకం మాధవి, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న లోకేశ్

పూర్ణకుంభ స్వాగతం పలికిన అధికారులు

విజయవాడ: ప్రముఖ పుణ్యక్షేత్రం విజయవాడ ఇంద్రకిలాద్రిపై కనకదుర్గమ్మను ఐటీ శాఖ మంత్రి, టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం ఆలయానికి వచ్చిన మంత్రికి దేవాదాయ కమిషనర్ రాంచంద్ర మోహన్, ఆలయ ఈవో శీనా నాయక్, పాలక మండలి చైర్మన్ బొర్ర రాధా కృష్ణ.. పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి ఆలయంలో లోకేశ్ ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దర్శనం అనంతరం లోకేశ్‌కు వేద పండితులు ఆశీర్వాదం అందించగా... అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని ఆలయ అధికారులు అందజేశారు. లోకేశ్ రాకతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా దుర్గమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ అభివృద్ధి గురించి అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అమ్మవారి దర్శనం కల్పించాలని అధికారులకు తెలిపారు. అనంతరం ఏపీ ప్రభుత్వ సలహాదారులు వేమూరి రవి కుమారు కుమారుడు కిరణ్ వివాహ వేడుకల్లో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు.

రైతులంటే పట్టింపులేని సిఎం రేవంత్

అకాల వర్షాలతో నష్టపోయినా చర్యలు లేవు

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

బండి తనయుడు భగీరథ్‌పై ఫోక్సో కేసు

మైనార్ బాలికపై అత్యాచరం జరిపినట్లు ఫిర్యాదు

భూముల ధరల పెంపు నిర్ణయం

రిజిస్ట్రేషన్లకు భారీగా డిమాండ్

తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు

రోడ్ల విస్తరణతో పాటు మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సిఎం రేవంత్

హైదరాబాద్: ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించు కున్నామని చెప్పారు.ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్యూర్,క్యూర్, రేర్ అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించా మన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ఏరియాను మాన్యూఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

నేడు ప్రధాని మోడీ రాక

నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధింపు

హైదరాబాద్: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించ నున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ ఆదివారం మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు.

ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు, స్నైపర్లు, ముఖ్తీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

ఉదయం

ఎట్టకేలకు తమిళనాడు ఉత్కంఠకు తెర

చెన్నై,: తమిళనాడు రాజకీయాల్లో అనిశ్చితి వీడింది. సిఎంగా జోసెఫ్ విజయ్ నియమితులయ్యారు. దీంతో ఆయన నేడు ఉదయం పదిగంటలకు తమిళనాడు సిఎంగా ప్రమాణం చేయనున్నారు. నెహ్రూ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత నాలుగు రోజుల ఉత్కంఠకు తెరదించుతూ శనివారం గవర్నర్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ప్రకటన చేశారు. అంతకుముందు విజయ్ తన అనుచరులతో కసలి గవర్నర్ను కలిసి చర్చించారు. తనకు మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలను అందించారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ జోసెఫ్ విజయ్‌ను సిఎంగా నియమిస్తూ లేఖలను అందించారు. దాదాపు గంటా నలభై నిముషాలు వీరి భేటీ జరిగింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కీలక మలుపులు తిరిగిన అత్యధిక స్థానాలు గెలిచిన విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు తెలపడంతో ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ లైన్ క్లియర్ చేశారు. ఈ మేరకు తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్‌ను నియమిస్తూ లోక్‌భవన్ ఓ ప్రకటన విడుదల చేసింది. శనివారం గవర్నర్‌ను కలిసి తమకు మద్దతిచ్చిన పార్టీల లేఖలను అందజేసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ కోరారు. మెజార్టీ మార్క్ (118)కు చేరుకోవడంతో గవర్నర్ సమ్మతించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియం వేదికగా టీవీకే చీఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మే 13వ తేదీలోగా బల నిరూపణ చేసుకోవాలని సూచించారు. దీంతో ఇక తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఈనెల 10న కొలువు తీరనుంది. గవర్నర్ అపాయింట్‌మెంట్ ఇవ్వడంతో శనివారం సాయంత్ర లోక్‌భవన్‌లో ఆయనను విజయ్ కలుసుకున్నారు. టీవీకేకు మద్దతిస్తున్న కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయూఎంఎల్ నేతలు కూడా విజయ్ వెంట గవర్నర్‌ను కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖలను విజయ్ గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఇందుకు గవర్నర్ సమ్మతించారు.

చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తదుపరి మంత్రి వర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. ఈనెల 4న వెలువడిన ఫలితాల్లో విజయ్ టీవీకే 108 సీట్లతో ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం లేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన గవర్నర్ మూడుసార్లు విజయ్‌కు అనుమతి నిరాకరించారు. ఈనెల 10వ తేదీతో గవర్నర్ ఇచ్చిన గడువు ముగియనుండటంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. రెండు చోట్ల నెగ్గిన విజయ్ ఒకచోట వదులుకోవాల్సి ఉండటంతో టీవీకే బలం 107కు చేరింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, వామపక్షాల నుంచి నలుగురు

ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వడంతో అది 116కు చేరింది. అయితే మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతుపై సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఇద్దరు ఎమ్మెల్యేలున్న వీసీకే బేషరుతుగా టీవీకేకు మద్దతు తెలిపింది. దీంతో పూర్తి సంఖ్యాబలం చేకూరిన విజయ్ నాలుగోసారి గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. అయితే అప్పుడు కూడా సస్పెన్స్ కొనసాగింది. కేరళ పర్యటన ఉండటంతో గవర్నర్ అందుబాటులో లేరని చెప్పిన లోక్‌భవనన్ వర్గాలు ఆ తర్వాత కొద్దిసేపటికే గవర్నర్ పర్యటన రద్దయిందంటూ ఆపాయింట్‌మెంట్ ఖరారు చేసింది. దీంతో నాలుగోసారి గవర్నర్‌ను కలిసిన విజయ్ పూర్తి సంఖ్యాబలాన్ని గవర్నర్ ముందుంచారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. ప్రభుత్వ ఏర్పాటులో టీవీకేకు మద్దతు ఇస్తున్న వీసీకే.. క్యాబినెట్ బెర్తులు మాత్రం వద్దని చెప్పింది. 'మేం ప్రభుత్వంలో చేరబోం. వెలుపలి నుంచే మద్దతు ఇస్తాం. భవిష్యత్‌లో ప్రభుత్వంలో భాగం అవుతామా లేదా..? అన్నది చెప్పలేం. రాష్ట్రపతి పాలనను నివారించేందుకు, ప్రజల తీర్పును నెరవేరేలా చేసేందుకు ప్రభుత్వ ఏర్పాటులో భాగం అవుతున్నాం' అని వీసీకే చీఫ్ తిరుమావళవన్ మీడియాకు వెల్లడించారు. తాము ఇప్పటికీ డీఎంకే నేతృత్వంలోని కూటమిలోనే ఉన్నామని వీసీకే, ఐయూఎంఎల్ వెల్లడించడం గమనార్హం. ఇప్పటికే వామపక్షాలు కూడా క్యాబినెట్ పదవులు వద్దని చెప్పిన విషయం తెలిసిందే. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో చెన్నై సమీపంలో టీవీకే ఎమ్మెల్యేలు ఉంటున్న రిసార్ట్ బయట భద్రతను భారీగా పెంచారు. ప్రస్తుతం విజయ్‌కు మద్దతు ఇస్తున్న సభ్యుల సంఖ్య 120కి చేరింది.పార్టీల వారీగా సంఖ్యాబలం ఇలా ఉన్నాయి. టీవీకే : 107, కాంగ్రెస్ : 5, సీపీఐ : 2, సీపీఎం : 2, వీసీకే : 2, ఐయూఎంఎల్: 2 ఉన్నాయి.

రైతులంటే పట్టింపులేని సిఎం రేవంత్

సిద్దిపేట: అకాల వర్షాల వల్ల రైతులు చాలా నష్టపోతున్నారని.. కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి రైతులపై పట్టింపు లేదని.. మూడు పంటలకు రైతుబంధు కూడా ఇవ్వలేదని హరీశ్ విమర్శించారు. ఢిల్లీకి లేఖలు రాయడం మాని, వెంటనే పండిన పంటను కొనుగోలు చేయాలని సూచించారు. శనివారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అల్లిపూర్ సొసైటీ వద్ద పొద్దు తిరుగుడు, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు బాధపడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క రివ్యూ మీటింగ్ కూడా పెట్టలేదని విమర్శించారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం కోతల సీజన్ వచ్చినప్పుడల్లా రివ్యూ మీటింగ్‌లు పెట్టి రైతుల అవసరాలన్నీ తీర్చేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం సీఎంతో పాటు మంత్రులు కూడా రివ్యూ చేసిన పాపాన పోలేదని మండిపడ్డారు. వడ్లు, పొద్దు తిరుగుడు, మక్కలు ఎలా కొనుగోలు చేస్తున్నారో చూడడానికి ఒక్క మంత్రి కూడా రైతుల దగ్గరికి రాలేదని మాజీ మంత్రి మండిపడ్డారు. ప్రభుత్వానికి రైతుల కంటే ముఖ్యమైన పని మరేముంటుందని ప్రశ్నించారు. సిద్దిపేట, చిన్నకోడూరు మండలాల్లో సన్‌ఫ్లవర్ రైతులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అని తేడా లేకుండా రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయాలని చెబుతున్నారని.. పంట మార్పిడి చేస్తే కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా సూర్యాపేట, సిద్దిపేట, జాలి తదితర ప్రాంతాల్లో వడ్లను బి గ్రేడ్ పేరుతో, తరుగు పేరుతో రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి.. మాటలు బంద్ చేసి ఐకేపీ సెంటర్ దగ్గరికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడాలి. 40 రోజులుగా సన్‌ఫ్లవర్ కొనుగోలు చేయకపోవడంతో పంటకు చెదలు పడుతున్నాయి' అని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేరళంపై కాంగ్రెస్ మల్లగుల్లాలు

న్యూఢిల్లీ/ తిరువనంతపురం:తమిళనాట ముఖ్యమంత్రి పదవిపై ఏర్పడిన సందిగ్ధత వీడడంతో ఇప్పుడు అందరి దృష్టి పొరుగు రాష్ట్రం కేరళపై పడింది. ఫలితాలు వెలువడి ఐదు రోజులు గడుస్తున్నా.. సీఎం ఎవరనే దానిపై ఇంకా స్పష్టతరాలేదు. సీఎం ఎంపికపై ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన సమావేశం జరిగినప్పటికీ.. సీఎం పేరును మాత్రం వెల్లడించలేదు. దీంతో ఆదివారం దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయఢంకా మోగించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పర్యటించిన ఏఐసీసీ పరిశీలకులు ముకుల్ వాస్నిక్, అజయ్ మాకెన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు శుక్రవారం నివేదిక సమర్పించారు. ఈ క్రమంలోనే శనివారం సాయంత్రం 4 గంటలకు ఖర్గే నివాసంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి రాహుల్ గాంధీ, కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్, సీఎం పదవి రేసులో ఉన్న వీడీ సతీషన్, కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితల హాజరయ్యారు. కీలక సమావేశం ముగిసిన అనంతరం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీ మీడియాతో మాట్లాడారు. సీఎం అభ్యర్థి ఎవరనే దానిపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు సంయమనం పాటించాలని కోరారు. నాయకత్వ ఎంపికపై అధిష్ఠానం సమష్టిగా నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరోవైపు సీఎం ఎవరనేది ప్రకటించే ముందు మరోసారి చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

చంద్రబాబు, పవన్ నివాసాలకు మోదీ

హైదరాబాద్,

ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా నగరంలోని ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నివాసాలకు ప్రధాని వెళ్లే అవకాశముంది. ఇప్పటికే చంద్రబాబు, పవన్ నివాస మార్గాల్లో భద్రతా సిబ్బంది ప్రధాని కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు. పవన్ కళ్యాణం ముక్కు సర్జరీతో రెస్ట్ తీసుకుంటున్నారు. చంద్రబాబు శనివారం బెంగాల్ సిఎం సువేందు అధికారి ప్రమాణానికి కూడా హాజరయ్యారు.

11 వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు

జిల్లా కాలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్: 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుండి నిర్వహించేచే విద్యాశాఖ వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విద్యా వారోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో సి ఎస్ మాట్లాడుతూ ఈ నెల 11 న ఎల్ బి స్టేడియం లో నిర్వహించనున్న విద్యావారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు బారి సంఖ్యలో హాజరయ్యేలా కలెక్టర్లు చొరవతీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టే వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను , రోజువారీ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్లకు విద్యాశాఖ ఉన్నతాధికారులు వివరించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కి సంబంధించిన పురోగతి, పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లు, జనాభా స్వీయ గణన కు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి సి ఎస్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రానా , కళాశాల విద్య

కమిషనర్ దేవసేన, పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ , పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

కారులో గ్యాస్ నింపుతుండగా మంటలు

పేలుడు ధాటికి రెండుకార్లు, టూవీలర్ దగ్ధం

కామారెడ్డి,మే9(ఆర్ఎన్ఎ): కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో ఓ కారులో గ్యాస్ నింపుతుండగా ఒక్కసారిగా ట్యాంకు పేలింది. ఈ ప్రమాదంలో కారు పక్కన పార్కింగ్ చేసి ఉన్న మరో రెండు కార్లు, ద్విచక్రవాహనం దగ్ధమయ్యాయి. పేలుడు ధాటికి భారీ శబ్దం రావడంతో స్థానికులు భయంతో పరుగులు తీశారు. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేశారు.

తమిళనాట భేతాళ ప్రశ్నలు ?

తమిళనాట ప్రతిష్ఠంభనకు చిన్న పార్టీలు ఆడుతున్న పెద్ద డ్రామాలు కలుషిత రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. లెఫ్ట్ పార్టీలు, ముస్లిం పార్టీ సహా ఇతర చిన్న పార్టీలు ఒకటి అరా సీటు సంపాదించినా బేరాలాడుతున్న తీరు వల్ల తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుకు ఆటంకాలు వస్తున్నాయి. ఈ క్రమంలో తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోందన్నారు. అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతా యన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది. రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించా లని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందే నన్నారు. ప్రభుత్వ ఏర్పాటు పక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో ఇబ్బందులు పడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. ప్రజా తీర్పును వమ్ము చేసేలా చిన్న పార్టీలు దోబూచులాడు తున్నాయి. మద్దతుకు ఓకే చెప్పి గవర్నర్‌కు లేఖలు అందించడంలో వెనక్కి తగ్గాయి. దీంతో మెజార్టీ విషయంలో గవర్నర్ సంతృప్తి చెందక పోవడంతో ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. 234 స్థానాలున్న అసెంబ్లీలో 108 స్థానాల్లో విజయ దుందుభి మోగించింది. అధికారం పొందడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ కు కేవలం పదకొండు స్థానాలు తక్కువ. ఇటువంటి పరిస్థితిలో అసెంబ్లీలో అతి పెద్ద పార్టీగా అవతరించిన పార్టీ నేతను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించడం అన్నది కేవలం ఆనవాయితీ మాత్రమే. గతంలో అటల్ బిహారి వాజ్‌పేయి నాయకత్వంలోని బిజెపికి నాటి రాష్ట్రపతి అటువంటి అవకాశం ఇవ్వడం 13 రోజుల్లో మెజారిటీ రుజువు చేసుకోలేక వాజ్‌పేయి రాజీనామా చేసిన విషయం అందరికీ తెలిసిందే! దేశంలోనూ వివిధ రాష్ట్రాల్లోనూ ఇటువంటి దృష్టాంతాలెన్నో జరిగాయి. అయితే ప్రమాణానాఇకి ముందు మద్దతు లేఖలతో సం÷-యా బలం తెలుసుకోవడం గవర్నర్ విధి. దీనిని ఎవ్వరూ తప్పు పట్టాల్సిన పనిలేదు. తమిళనాడు ప్రజలు విజయ్ నాయకత్వంలోని టివికె పార్టీకి మె.ఆర్టీ సీట్లు కట్టబెట్టారు. ఫలితాలు వచ్చిన మరునాడే అతి పెద్ద పార్టీగా వచ్చిన తమను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ చేసిన విజ్ఞప్తిని గవర్నర్ ఆహ్వానిస్తూనే మద్దతు లేఖలు కోరారు. అయితే విజయ్ కూడా ఈ విషయంలో కొంత డ్రామాలు ఆడుతున్నట్లుగా ఉంది. అయిదు సీట్లున్న కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉన్నప్పటికీ మెజారిటీకి అవసరమైన మద్దతు మాత్రం చూపడం లేదు. తమిళ ప్రజా తీర్పును అమలు చేయడానికి తమిళనాట గందరగోళం సృష్టించాలని తమిళ పార్టీలే యత్నిస్తున్నాయి. వామపక్షాలు బేషరతు నిర్ణయం తీసుకొని టివికె ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ప్రకటించాయి. విసికె మద్దతు లేఖ ఇస్తే మేజిక్ ఫిగర్ చేరుకోవడం సులువవుతుంది. ఈ క్రమంలో తమిళనాడులో నూతన ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా ప్రతిష్టంభన వీడలేదు. విజయ్ నేతృత్వంలోని

టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ.. ప్రభుత్వ ఏర్పాటుకు సతమతమవుతోంది. చిన్న పార్టీల మద్దతు ఉందని చెబుతూ మూడు రోజుల్లో మూడుసార్లు గవర్నర్‌ను కలిసినా.. ప్రభుత్వ ఏర్పాటుకు ఆ రాష్ట్ర లోక్‌భవన్ నుంచి పిలుపు రాకపోవడం తమిళ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠగా మారింది. ఇదంతా కేవలం మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలు సమకూర్చడంలో చేస్తున్న జాప్యంగానే చయేడాలి.

అతిపెద్ద పార్టీ అయినా ప్రతిపక్షంలో ఉన్నాం

పార్లమెంటులో ప్రమోద్ మహాజన్ ఛతురోక్తులు

న్యూఢిలీ:భారత రాజకీయాలపై దివంగత భాజపా నేత ప్రమోద్ మహాజన్ గతంలో ఓసారి పార్లమెంటులో చేసిన ప్రసంగం ప్రస్తుతం వైరల్‌గా మారింది. వాజ్‌పేయ్ 13 రోజుల పాలన అనంతరం మెజార్టీ నిరూపిచుకోవడంలో విఫలం కావడంతో విపక్షంలో కూర్చుకున్నారు. 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో విశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా నాటి భాజపా నేత ప్రమోద్ మహాజన్ ప్రసంగిస్తూ సంకీర్ణ రాజకీయాల్లో వైరుధ్యాల గురించి తనదైన శైలిలో వివరించారు. ఈ క్రమంలో గతంలో పార్లమెంటరీ బృందం చైనా పర్యటన విషయాలను ఉదహరించారు. భారత ప్రజాస్వామ్యం ఎలా పనిచేస్తుందనే విషయాన్ని తెలుసుకునేందుకు చైనా ప్రతినిధులు ఆసక్తి చూపించారని.. వారికి ఆ విషయాలను ప్రమోద్ వివరించిన తీరు సభలో హాస్యం పండించింది. నేను ప్రమోద్ మహాజన్. లోక్‌సభ సభ్యుడిని. అతిపెద్ద రాజకీయ పార్టీకి చెందిన నేతను. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నాను. కాంగ్రెస్ ఎంపీ శ్రీబల్లవ్ పాణిగ్రహిని చూపిస్తూ.. ఆయన రెండో అతిపెద్ద పార్టీకి చెందినవారు. ప్రభుత్వం బయట ఉన్నప్పటికీ.. ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారు. సీపీఎం నేత ఎంఏ బేబీని పరిచయం చేస్తూ.. ఆయన మూడో అతిపెద్ద పార్టీకి చెందినవారు. కూటమిలో ఉన్నారు కానీ ప్రభుత్వంలో లేరు. చివరగా.. రమాకాంత్ ఖలాప్ (నాడు మహారాష్ట్రవాదీ గోమంతక్ పార్టీ నేత). ఆ పార్టీకి చెందిన ఒకే ఒక సభ్యుడు. కానీ, ప్రభుత్వంలో ఉన్నారు' అని ప్రమోద్ మహాజన్ వివరించడంతో సభలో నవ్వులు విరిశాయి. 1996 లోక్‌సభ ఎన్నికల్లో అతిపెద్ద రాజకీయ పార్టీగా భాజపా అవతరించినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ రాలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు నాటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ ఆహ్వానించడంతో వాజ్‌పేయీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ప్రాంతీయ పార్టీల మద్దతు లభిస్తుందని ఆయన భావించినప్పటికీ.. వారు తోడుగా నిలవకపోవడంతో ప్రభుత్వం కూలిపోయింది. దీంతో 13 రోజులకే వాజ్‌పేయీ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత భాజపా, కాంగ్రెస్ మినహా మిగతా పార్టీలు యునైటెడ్ ఫ్రంట్‌గా ఏర్పాటవగా దేవెగౌడ ప్రధాని అయ్యారు. ఆ సమయంలో కాంగ్రెస్ ఈ ప్రభుత్వానికి వెలుపలి నుంచి మద్దతు ప్రకటించింది.

50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి

విశాఖపట్నం రానున్న 50 ఏళ్లలో విశాఖ నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సెమీ రింగురోడ్డు నిర్మిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ అన్నారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర రింగు రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్పారు. వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి అధికారులతో నారాయణ సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరం. దీనిపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించాం. మాస్టర్‌ప్లాన్ అంశంలో వచ్చిన వినతులపై ఈ సమావేశంలో చర్చించాం. ఎమ్మెల్యేల నుంచి అందిన వినతుల్లో 90 శాతం పరిష్కరించాం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ విస్తరించి ఉంది. ఈనెల చివరి నాటికి సెమీ రింగురోడ్డు డీపీఆర్ సిద్ధమవుతుంది. భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఏడు కనెక్టింగ్ రోడ్లను వీఎంఆర్డీఏ నిర్మిస్తోంది. ఇప్పటికే మూడు పూర్తయ్యాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రూ.14వేల కోట్లతో తాగునీటి ప్రాజెక్టు వస్తోంది. ఇది పూర్తయితే 95 శాతం ఇళ్లకు తాగునీరు అందుతుందని మంత్రి నారాయణ వివరించారు. మాస్టర్ ప్లాన్ మేరకు విశాఖ పట్టణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరమని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామమని మంత్రి వెల్లడించారు. 'నగరం అభివృద్ధి చెందాలి అంటే మాస్టర్ ప్లాన్ అవసరం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ ఉంది. 4,387.36 చదరపు కిలోమీటర్ల పరిధిలో మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. మిగిలిన ప్రాంతంలో రానున్న అక్టోబర్ నెలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తాం. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన వినతులపై సమీక్షలో చర్చ జరిపాం. ఎమ్మెల్యేలు తీసుకువచ్చిన వినతులు 90 శాతం పైగా పరిష్కారం చూపాం. 2021లో రూపొందించిన మాస్టర్ ఎ÷-లాన్‌ను రీవిజిట్ చేయాలని ప్రజా ప్రతినిధులు సీఎంను కోరారు. దీనిపై భారీ ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. తొలుత 3720 అభ్యంతరాలు రాగా రెండవసారి 1236 అభ్యంతరాలు వచ్చాయి. సమీక్షకు హాజరుకాని ఎమ్మెల్యేలతో చర్చించి మాస్టర్ ప్లాన్ ప్రకటిస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు. హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమి రింగ్ రోడ్డు నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర సెమి రింగ్ రోడ్డు నిర్మాణం. ఈనెల చివరికి సెమి రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధం అవుతుంది. అలానే భోగాపురం విమానాశ్రయంకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం' అని మంత్రి నారాయణ వెల్లడించారు.మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ ఎకనామిక్ కారిడార్ ఆధారంగా సమీక్ష సమావేశం జరిగిందని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా మారుతోందన్నారు.

ఎపిలో పలువురు ఐఎఎస్‌ల బదిలీలు

అమరావతి,మే9(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఐఏఎస్ అధికారుల బదిలీలు, అదనపు బాధ్యతలపై శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న శశి భూషణ్ కుమార్‌కు జలవనరుల శాఖ బాధ్యతలు అప్పగించింది. జలవనరుల శాఖ స్పెషల్ సీఎస్, ఫుల్ అడిషనల్ ఛార్జ్ బాధ్యతల నుంచి సీఎస్ సాయి ప్రసాద్‌కు ప్రభుత్వం రిలీఫ్ ఇచ్చింది. పర్యావరణ, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండేకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు జీఓ ఆర్టీ నెంబర్ 918ను సీఎస్ జి.సాయి ప్రసాద్ జారీ చేశారు.

బండి తనయుడు భగీరథ్‌పై ఫోక్సో కేసు

హైదరాబాద్:కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, తెలంగాణ భారతీయ జనతా పార్టీ కీలక నేత బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయినట్లు సమాచారం. ఒక 17 ఏళ్ల బాలికకు బలవంతంగా మద్యం తాగించి, హైదరాబాద్‌లోని మొయినాబాద్ ఫామ్‌హౌస్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వేధింపుల కారణంగా బాధితురాలు రెండుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సమాచారం. చివరికి గత అర్ధరాత్రి ఆమె పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే, మొదట్లో బండి భగీరథ్‌పై కేసు నమోదు చేసేందుకు పోలీసులు వెనుకాడటంతో పోలీస్ స్టేషన్ వద్ద సుమారు ఆరు గంటల పాటు హైడ్రామా చోటుచేసుకుంది. ఆ తర్వాత బాధితురాలి నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసు అనంతరం బండి సంజయ్ కొడుకు భగీరాథ్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాడు. ఇంతకుముందు కూడా కాలేజీలో ఒక విద్యార్థిపై దాడి చేసి భగీరథ్ వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. అయితే భగీరథ్‌పై పాత వివాదాల నేపథ్యంలో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గతంలో చేసిన ట్వీట్ ఇప్పుడు మళ్ళీ వైరల్‌గా మారింది. భగీరథ్‌ను ఇరాక్ మాజీ నియంత సద్దాం హుస్సేన్ కుమారుడు ఉదయ్ హుస్సేన్‌తో పోలుస్తూ ఆర్జీవీ అప్పట్లో చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా నిలిచింది.

ఉదయం

రూ.42 వేల కోట్లపై కీలక అప్డేట్..

బ్యాంకుల్లో మూలుగుతోన్న అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లపై కీలక ప్రకటన చేసింది

బ్యాంకుల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్లు ఏకంగా రూ.42 వేల కోట్లకుపైగా ఉన్నాయి. వీటిని సంబంధించిన కీలక అప్డేట్ ఇచ్చింది ఆర్‌బీఐ. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను అందించేందుకు ఏర్పాటు చేసిన పోర్టల్ పరిధిలోకి 30 బ్యాంకులు వచ్చినట్లు తెలిపింది. ఇకపై ఈజీగా తమకు సంబంధించిన డిపాజిట్లను తనిఖీ చేసుకోవచ్చు.

బ్యాంకుల్లో మూలుగుతోన్న రూ.42 వేల కోట్లకుపైగా అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లపై కీలక ప్రకటన చేసింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్గమ్ పోర్టల్ ద్వారా తమకు సంబంధించిన అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు లేదా అకౌంట్ల వివరాలను తనిఖీ చేసుకునేందుకు 30 బ్యాంకులు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. అంటే ఈ ఉద్గమ్ పోర్టల్ లోకి 30 బ్యాంకులు చేరినట్లు వెల్లడించింది. అలాగే మిగిలిన బ్యాంకులు సైతం త్వరలోనే ఉద్గమ్ పోర్టల్ పరిధిలోకి వస్తాయని, ఆ ప్రాసెస్ కొనసాగుతు న్నట్లు తెలిపింది.

ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్లకు సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఆన్‌లైన్ పోర్టల్ ఉద్గమ్ ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు లేదా ఖాతాలు అనేవి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవార్నెస్‌లో భాగం. మీకు సంబంధించిన అకౌంట్లు, డిపాజిట్లు ఏమైనా ఉంటే మీరు ఉద్గమ్ పోర్టలో రిజిస్టర్ అయి తనిఖీ చేయవచ్చు. ఏవైనా డిపాజిట్లు ఉన్నట్లు గుర్తిస్తే వాటిని మీరు క్లెయిమ్ చేసుకునేందుకు వీలుంటుంది. 'మార్చి 4, 2024 నాటికి మొత్తం 30 బ్యాంకులు ఉద్గమ్ పోర్టల్ లోకి వచ్చాయి. ఆర్‌బీఐ డీఈఏ ఫండ్ లోని ఈ అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల మొత్తంలో ఈ బ్యాంకుల్లోనే 90 శాతంగా ఉన్నాయి.' అని తెలిపింది సెంట్రల్ బ్యాంక్. ఈ మేరకు ఉద్గమ్ పోర్టల్‌లో తరుచూ అడిగే ప్రశ్నలకు సమాధానాలు అందించింది. ఉద్గమ్ పోర్టల్‌లో తమకు సంబంధించిన అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల వివరాలు తెలుసుకోవాలంటే ముందుగా యూజర్లు తమ పేరు, మొబైల్ నంబర్ సాయంతో రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే, ఈ పోర్టల్ కేవలం వివిధ బ్యాంకుల్లోని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లకు సంబంధించిన వివరాలను తనిఖీ చేసేందుకు మాత్రమే ఉపయోగపడుతుంది. అలాగే వివిధ బ్యాంకులకు సంబంధించిన క్లెయిమ్ సెటిల్మెంట్ ప్రాసెస్ సంబంధించి సమాచారం మాత్రమే అందిస్తుంది. అంటే ఈ పోర్టల్ ద్వారా తమకు సంబంధించిన అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం లేదు. మీరు సదరు బ్యాంకుకు వెళ్లి క్లెయిమ్ చేసుకోవాల్సి ఉంటుంది.

మరోవైపు.. 2023, మార్చి 31 నాటికి దేశంలోని వివిధ బ్యాంకుల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్ల విలువ రూ.42,270 కోట్లకు చేరినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. వార్షిక ప్రాతిపదికన చూసుకుంటే ఈ డిపాజిట్లు 28 శాతం పెరిగాయి. 2021-22 ఆర్థిక ఏడాదిలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల వద్ద అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు రూ.32,934 కోట్లు ఉండేవి. 2022-23 ఏడాదిలో ప్రభుత్వ రంగ బ్యాంకుల వద్దే రూ.36,185 కోట్లు ఉండగా.. ప్రైవేట్ బ్యాంకుల్లో రూ.6,087 కోట్లు ఉన్నాయి. సాధారణంగా 10 ఏళ్లు లేదా అంత కంటే ఎక్కువ కాలం పాటు క్లెయిమ్ చేయని డిపాజిట్లను బ్యాంకులు, రిజర్వ్ బ్యాంకుకు చెందిన డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ నిధికి బదిలీ చేస్తాయి.

అక్కడ సీక్రెట్ బంకర్ నిర్మించుకుంటున్న మార్క్ జుకర్‌బర్గ్..

ప్రపంచంలోనే అత్యంత కుబేరుల్లో ఒకరైన మెటా సీఈఓ మార్క్ జుకర్‌బెర్గ్.. హవాయి దీవుల్లో పెద్ద మొత్తంలో భూమి కొనుగోలు చేశారట. అక్కడే ఒక విలాసవంతమైన ఎస్టేట్ నిర్మించుకునే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. దీని కోసం ఏకంగా 260 మిలియన్ డాలర్లు ఖర్చు పెడుతున్నట్లు సమాచారం.

ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ఫౌండర్ మార్క్ జుకర్‌బర్గ్ ఇప్పుడు ప్రపంచంలోని కుబేరుల్లో టాప్-10లో ఉటారు. ఈయన ఇప్పుడు హవాయి ద్వీపాల్లోని కవాయిలో కొంత భూమి కొనుగోలు చేసేందుకు కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది. అక్కడే ఇప్పుడు విలాసవంత ఎస్టేట్‌ను నిర్మించుకుంటున్నట్లు సమాచారం. దీంట్లోనే ఒక రహస్య బంకర్ ఏర్పాటు చేసుకుంటున్నట్లు ఇప్పటికే అంతర్జాతీయ మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. హవాయి ద్వీపాల్లోని కవాయి ప్రాంతంలో దాదాపు 1400 ఎకరాల భూమిని మార్క్ జుకర్‌బర్గ్ కొనుగోలు చేశారట. దీంట్లో ఏకంగా 5 వేల చదరపు అడుగుల్లో బంకర్ నిర్మిస్తున్నారు. బంకర్‌లోనే విద్యుత్, ఆహారం వంటి సదుపాయాలు ఉండేలా

ఏర్పాట్లు చేసుకుంటున్నారు మార్క్. దీని కోసం 260 మిలియన్ డాలర్ల వరకు ఖర్చు పెడుతున్నట్లుగా తెలుస్తోంది. ఇది భారత కరెన్సీలో దాదాపు రూ. 2 వేల కోట్లకుపైనే ఉంటుందంట. అయితే దీనిపై ఇప్పటివరకు మార్క్ జుకర్‌బర్గ్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ ప్రాజెక్ట్ విషయాలు ఎక్కడా బయటికి రాకుండా జుకర్‌బర్గ్ జాగ్రత్త పడుతున్నట్లుగా తెలిసింది. దీనికి సంబంధించిన వివరాల్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన చాలా మంది సహచరుల్ని ప్రాజెక్ట్ నుంచి తప్పించినట్లు అక్కడ పనిచేస్తున్న కార్మికులు చెప్పారట. ఆ ప్రాజెక్ట్ వివరాల్ని బయటకు వెల్లడిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించగా.. అక్కడ ఫొటోలు తీసుకునేందుకు కూడా కార్మికులు భయపడుతున్నారట. కవాయి దీవుల జనాభా దాదాపు 73 వేలుగా ఉంది. స్వర్గాన్ని తలపించే ఈ ప్రాంతాన్ని ది గార్డెన్ ఐల్‌గా చెబుతుంటారు. ప్రపంచవ్యాప్తంగా సంపన్నులకు ఈ ప్రాంతం వేదికగా నిలుస్తుంటుంది. పైరేట్స్ ఆఫ్ ది కరేబియన్, జురాసిక్ పార్క్ వంటి చాలా హాలీవుడ్ సినిమాల్ని ఇక్కడే తీశారు. 2014 ఆగస్టులోనే జుకర్‌బర్గ్ ఈ ప్రాంతంలో భూమి కొనుగోలు చేసినట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. 2016 క్రిస్మస్ హాలిడే నేపథ్యంలో కవాయి దీవుల్లో మార్క్ పర్యటించి.. కుటుంబంతో కలిసి దిగిన కొన్ని ఫొటోల్ని కూడా పోస్ట్ చేసినట్లు మీడియా కథనాల్లో వచ్చాయి.

వరుసగా 3 రోజులు బ్యాంకులు బంద్..

మీకు బ్యాంకులో ఏదైనా పని ఉందా? అయితే వీకెండ్ వరకు ఆగకండి. ముందే చూస్కుంటే బెటర్. ఎందుకంటే వరుసగా రెండు వారాంతాలు బ్యాంకులకు వరుసగా 3 రోజుల చొప్పున సెలవులు

వస్తున్నాయి. ఇప్పుడు మార్చి 8 నుంచి 10 వరకు బ్యాంకులకు సెలవు ఉంది. ఈ నెలలో మొత్తం వేర్వేరు ప్రాంతాల్ని బట్టి 14 రోజులు బ్యాంకులకు హాలిడే ఉంది.

బ్యాంక్ కస్టమర్లకు అలర్ట్. వరుసగా 3 రోజులు బ్యాంకులకు సెలవు ఉంది. మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8న (శుక్రవారం) బ్యాంక్ హాలిడేగా నిర్ణయించింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. దేశంలో చాలా ప్రాంతాల్లో ఈ రోజున సెలవు ఉంది. మార్చి నెలకు సంబంధించి ఆర్‌బీఐ క్యాలెండర్ ప్రకారం మొత్తం 14 రోజులు బ్యాంక్ సెలవులు ఉన్నాయి. వీటిల్లో రెండో, నాలుగో శనివారాలు, ఆదివారాలు కూడా ఉండటం గమనించొచ్చు. అయితే ఇక్కడ విశేషం ఏంటంటే.. రెండు లాంగ్ హాలిడే వీకెండ్స్ ఉన్నాయి. అంటే 3 రోజుల చొప్పున రెండుసార్లు సెలవులు ఉన్నాయి. ఇప్పుడు మార్చి 8న మహాశివరాత్రి సెలవు కాగా.. మార్చి 9న రెండో శనివారం, మార్చి 10న ఆదివారం ఉంది. అంటే ఈ 3 రోజుల పాటు బ్యాంకులకు హాలిడే ఉండటంతో ఏదైనా పని చూసుకోవాలంటే ఈ రెండు రోజుల్లోనే చూసుకోవడం బెటర్. ఉద్యోగాలు చేసే వారికి సెలవులు దొరకడం కష్టం. అందుకే బ్యాంకులో ఏదైనా పని ఉంటే దానికి తగ్గట్లుగా షెడ్యూల్ చేసుకొని వెళ్లాల్సి ఉంటుంది. తీరా అక్కడికి వెళ్లాక బ్యాంక్ క్లోజ్ ఉంటే సమయం వృథా అవుతుంది. పని ఆలస్యం అవుతుంది. అందుకే బ్యాంకులు ఎప్పుడెప్పుడు పనిచేస్తున్నాయి.. హాలిడేస్ ఎప్పుడు ఉన్నాయి అనేది ముందుగానే తెలుసుకోవాలి.

మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, చండీగఢ్, ఉత్తరాఖండ్, జమ్మూ- శ్రీనగర్, కేరళ, ఉత్తర్‌ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో బ్యాంకులకు హాలిడే ఉంది. తర్వాత మళ్లీ మార్చి 25న బ్యాంకులకు హోలీ సందర్భంగా పలు రాష్ట్రాల్లో సెలవు ఉండగా.. అంతకుముందు రెండు రోజులు అంటే మార్చి 23న నాలుగో శనివారం, మార్చి 24న ఆదివారం హాలిడే ఉంది. ఇక్కడ కూడా లాంగ్ హాలిడే వీకెండ్ వచ్చిందన్నమాట. బ్యాంకులకు సెలవుల్ని ఆర్బీఐ జాతీయ సెలవులు, ప్రాంతీయ సెలవులు, రెండో నాలుగో శనివారాలు, ఆదివారాలు ఇలా అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని నిర్ణయిస్తుంటుంది.

ట్యాక్స్ పేయర్స్‌కి గుడ్‌న్యూస్..

పెండింగ్ రిఫండ్స్ కోసం ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న పన్ను చెల్లింపుదారులకు అదిరే శుభవార్త అందించింది ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్. పెండింగ్ రిటర్న్ల ప్రాసెసింగ్ పూర్తి చేసి రిఫండ్స్ రిలీజ్ చేస్తామని వెల్లడించింది. అందుకు డెడ్‌లైన్ ఫిక్స్ చేసింది. అర్హులైన వారికి ఇ-మెయిల్స్ పంపిస్తోంది. మరి మీకు వస్తుందమే చెక్ చేసుకోండి. పన్ను చెల్లింపుదారులకు అదిరే శుభవార్త. ఆర్థిక ఏడాది 2020-21 (అసెస్మెంట్ ఇయర్ 2021-22)కు సంబంధించిన ఆదాయపు పన్ను రిఫండ్ కోసం ఎదురుచూస్తున్న వారికి తీపికబురు అందించింది ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్. ఈ మేరకు మార్చి 1,2024 రోజునే ఆదేశాలు జారీ చేసింది సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్. పెండింగ్ రిఫండ్స్ కోసం చూస్తున్న ట్యాక్స్ పేయర్స్ కి ఆదాయపు ట్యాక్స్ రిఫండ్ ఏప్రిల్ 30, 2024 నాటికి అందజేయనున్నట్లు వెల్లడించింది. ఎవరైతే చాలా రోజులుగా ఆయా పెండింగ్ రిఫండ్ కోసం చూస్తున్నారో వారికి మెయిల్స్ పంపిస్తోంది ఐటీశాఖ. వారు తమ స్టేటస్ తెలుసుకునేందుకు ఇమెయిల్స్ చెక్ చేసుకోవచ్చని తెలిపింది. అలాగే ఏదైనా రిఫండ్ చెల్లించే అవకాశం ఉన్న వారికి సమాచార నోటీసులు పంపించే అవకాశం ఉందని, ఎప్పటికప్పుడు ఇ-మెయిల్స్ చెక్ చేసుకుంటూ ఉండాలని తెలిపింది. సెంట్రలైజ్డ్ ప్రాసెసింగ్ సెంటర్ ఐటీఆర్స్ ని నిర్ణీత సమయంలోపు ప్రాసింగ్ చేసిన తర్వాత వాటికి సంబంధించి ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 143(1) ప్రకారం ట్యాక్స్ పేయర్స్‌కి సమాచార నోటీసులు జారీ చేస్తారు. ఇలాంటి సమాచార నోటీసులు అందినట్లయితే వారి ఐటీఆర్ విజయవంతంగా ప్రాసెసింగ్ పూర్తయిందని అర్థం. ఏదైనా రిఫండ్ అమౌంట్ రావాల్సి ఉంటే అది బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది. అయితే, చాలా మంది పన్ను చెల్లింపుదారులు ఆర్థిక ఏడాది 2020-21కి సంబంధించిన ఐటీ రిటర్న్ల ప్రాసెసింగ్ కోసం వేచి చూస్తున్నారు. ఆ ఆర్థిక ఏడాదికి సంబంధించిన ఐటీఆర్ ప్రాసెసింగ్ లో జాప్యం జరిగిన వాటికి ఇప్పుడు మోక్షం లక్షించనుంది. సాంకేతిక సమస్యలు, ఇతర కారణాల వల్ల అసెస్మెంట్ ఇయర్ 2021-22కి సంబంధించిన కొన్ని ఐటీ రిటర్న్ల ని ప్రాసెసింగ్ చేయలేదని గతంలోనే ఐటీ శాఖ తెలిపింది. సెక్షన్ 143 (1)లోని సబ్ సెక్షన్ (1) ప్రకారం వాటి ప్రాసెసింగ్ నిలిపివేసినట్లు తెలిపింది. దీని కారణంగా సరైన సమయానికి ఐటీ రిటర్న్ల దాఖలు చేసిన వారికి సైతం రిఫండ్స్ అందలేదు. అయితే, ఇప్పుడు వాటి ప్రాసెసింగ్ కి డెడ్‌లైన్ ఫిక్స్ చేసింది ఐటీ శాఖ. ఏప్రిల్ 30 లోపు ప్రాసెస్ పూర్తి చేయనున్నట్లు మార్చి 1, 2024 రోజున ప్రకటన చేసింది.

మరోసారి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తలపడనున్న జో బైడెన్, డొనాల్డ్ ట్రంప్

అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్. బైడెన్ కంటే ముందు డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నారు. అయితే గత అమెరికా ఎన్నికల్లో బైడెన్, ట్రంప్ తలపడగా.. ట్రంప్‌పై బైడెన్ విజయం సాధించి అమెరికా అధ్యక్షుడు అయ్యారు. అయితే వచ్చే ఎన్నికల్లో కూడా బైడెన్, ట్రంప్ మరోసారి ప్రత్యర్థులుగా పోటీ చేసేందుకు సిద్ధం అయ్యారు. ఇప్పటికే జరుగుతున్న రిపబ్లికన్ పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో దూసుకుపోతున్న డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ముందువరుసలో ఉన్నారు. మరోవైపు.. డెమోక్రటిక్ పార్టీ తరఫున మరోసారి జో బైడెన్ బరిలోకి దిగేందుకు సిద్ధం అవుతున్నారు. అమెరికాలో మరికొన్ని రోజుల్లో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ముందున్నారు. మంగళవారం ఒకేసారి 16 రాష్ట్రాల్లో జరిగిన ప్రైమరీ ఎన్నికల్లో మరింత ముందుకు దూసుకెళ్లిన డొనాల్డ్ ట్రంప్.. అధ్యక్ష ఎన్నికల అభ్యర్థిత్వాన్ని మరింత పదిలం చేసుకున్నారు. ఇక డెమోక్రటికన్న తరఫున మరోసారి జో బైడెన్.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్నారు. అయితే ఇది తేలాలంటే డొనాల్డ్ ట్రంప్ ఈ నెల 12 వ తేదీ వరకు వేచి ఉండాల్సింది. అటు జో బైడెన్ ఈ నెల 19 వ తేదీ వరకు ఆగాల్సిందే. అప్పటికి అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో రిపబ్లికన్, డెమోక్రటిక్ పార్టీల తరఫున పోటీ చేసే అభ్యర్థులు ఎవరో తేలిపోనుంది.

అయితే 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల లాగానే ఈసారి కూడా మళ్లీ డొనాల్డ్ ట్రంప్, జో బైడెన్.. రిపబ్లికన్, డెమోక్రటిక్ పార్టీల తరఫున పోటీలో ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని.. విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం జరిగిన ప్రైమరీ ఎన్నికలతో ఇది మరింత స్పష్టం అయింది. అయితే ఇందులో ఎవరు విజయం సాధించినా.. ఆయా పార్టీల ప్రధాన అభ్యర్థులకు సంఖ్యాబలం దృష్ట్యా ఇవి ఎంతో కీలకంగా మారనున్నాయి. అధ్యక్ష పదవికి అభ్యర్థులకు మద్దతు తెలపడంతోపాటు ఉత్తర కరోలినా, కాలిఫోర్నియా వంటి ప్రాంతాల్లో ఎవరిని గవర్నర్లుగా నియమించాలి అనేది కూడా ఈ ఫలితాలే నిర్ణయించనున్నాయి. అయితే జో బైడెన్, డొనాల్డ్ ట్రంప్ మరోసారి 2024 ఎన్నికల్లో తుది పోటీ దారులుగా ఉండటం అమెరికా ఓటర్లకు నచ్చడం లేదని తెలుస్తోంది. కానీ ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే అదే నిజం అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. బైడెన్, ట్రంప్‌ల గురించి ఏపీ-ఎన్‌వోఆర్‌సీ ప్రజా వ్యవహారాల పరిశోధన కేంద్రం నిర్వహించిన ఓ సర్వేలో సంచలన విషయాలు వెల్లడి అయ్యాయి. వీరిద్దరిలో ఎవరికీ తగినంత మానసిక దృఢత్వం లేదని అమెరికా ప్రజల్లో ఎక్కువమంది భావిస్తున్నట్లు ఈ సర్వేలో బయటపడింది.

రిపబ్లికన్, డెమోక్రటిక్ పార్టీల తరఫున పోటీలో ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని.. విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం జరిగిన ప్రైమరీ ఎన్నికలతో ఇది మరింత స్పష్టం అయింది. అయితే ఇందులో ఎవరు విజయం సాధించినా.. ఆయా పార్టీల ప్రధాన అభ్యర్థులకు సంఖ్యాబలం దృష్ట్యా ఇవి ఎంతో కీలకంగా మారనున్నాయి.

మరోవైపు.. ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ గురువారం అమెరికా ప్రజలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేయనున్నారు. ఆ తర్వాత అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ప్రభావం చూపే కీలక రాష్ట్రాలైన పెన్సిల్వేనియా, జార్జియాల్లో నిర్వహించనున్న ఎన్నికల ప్రచారంలో బైడెన్ పాల్గొనున్నారు. అమెరికాలో రికార్డు స్థాయిలో ఉద్యోగాల కల్పన, జీతాల పెంపు, డ్రగ్స్ వినియోగం తగ్గేలా చూడడం వంటి వాటిని తన విజయాలుగా అమెరికా ప్రజలకు జో బైడెన్ వివరించనున్నారు. ఇక రిపబ్లికన్ పార్టీ తరఫున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న డొనాల్డ్ ట్రంప్.. అమెరికా ఫస్ట్ నినాదాన్ని అందుకున్నారు. అమెరికాను మళ్లీ గొప్పదేశంగా చేద్దాం అనే నినాదంతోనే ఈసారి కూడా ట్రంప్ వినిపించనున్నారు. అయితే ట్రంప్ చేస్తున్న ప్రచారానికి బదులుగా బైడెన్ ప్రచారం ఉంటుందని వైట్‌హౌస్ అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. మరోవైపు.. ఇప్పటికే రిపబ్లికన్ పార్టీ తరఫున అప్రతిహత విజయాలతో దూసుకెళ్తూ.. అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం ముందు వరుసలో ఉన్న డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే 12 మందికిపైగా పైగా ప్రధాన పోటీదారులను ఓడించి విజయానికి మరింత దగ్గరయ్యారు. ఇక రిపబ్లికన్ పార్టీ తరఫున అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న నిక్కీ హేలీ ఒక్కరే మిగిలారు. నార్త్ కరోలినా రిపబ్లికన్ కాకస్‌లలో జరిగిన ఎన్నికల్లోనూ ట్రంప్ గెలుపొందారు.

24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారంతో పప్పు.. రెస్టారెంట్‌లో సరికొత్త వంటకం

బంగారం ఎక్కువగా ఉన్న వారిని సాధారణంగా ఏం అంటారు. అంత బంగారం ఎందుకు దాన్ని ఏమైనా తింటారా అని సరదాగా ఆటపట్టిస్తూ ఉంటారు. అయితే ఇది ఇప్పటివరకు కేవలం సామెతగానే ఉన్నా.. ఒక రెస్టారెంట్ మాత్రం సీరియస్‌గా తీసుకుంది. ఏకంగా బంగారంతో కర్రీలు ట్రై చేసింది. బంగారంతో దాల్ కర్రీ వండి ప్రస్తుతం సంచలనం సృష్టించింది. ఇంతకీ ఈ గోల్డెన్ దాల్ కర్రీ ఎలా ఉంటుంది. దాన్ని ఎలా తయారు చేస్తారు. ఆ కర్రీని ఎవరు తయారు చేశారు అనే విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.

రెస్టారెంట్లలో చెఫ్‌లు రోజు రోజుకూ రకరకాల వంటకాలు తయారు చేస్తూ ఉంటారు. ఆ వంటకాలను స్పెషల్ డిష్‌లుగా ప్రచారం చేస్తే.. వాటిని తినడానికి జనం ఎగబడిపోతూ ఉంటారు. తాజాగా 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారంతో చేసిన దాల్ ఫ్రై తయారీకి సంబంధఇంచిన ఓ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. బంగారంతో పప్పు కర్రీని వండడం చూసి నెటిజన్లు అవాక్కవుతున్నారు. దీనికి దాల్ కష్కన్ అని పేరు పెట్టారు. దుబాయ్ ఫెస్టివ్ సిటీ మాల్‌లో చెప్ రణ్ వీర్ బ్రార్.. ఈ దాల్ కష్కన్‌ను తయారు చేశారు. అయితే ఇలాంటి వంటకాలతో ఏంటి ఉపయోగం అంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఇక ఈ దాల్ కష్కన్‌కు సంబంధించిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో 'స్ట్రీట్ ఫుడ్ రిసిప్' అనే అకౌంట్ నుంచి పోస్ట్ చేశారు. దుబాయ్ ఫెస్టివ్ సిటీ మాల్‌లో చెఫ్ రణ్‌వీర్ బ్రార్ తయారు చేశారని.. దానికి 24 క్యారెట్ గోల్డెన్ తడ్కే వాలీ దాల్ అని క్యాప్షన్ కూడా ఇచ్చారు. ఇక ఈ దాల్ కష్కన్ ధర 58 దిర్హామ్‌లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ.1300 ఉంటుందని తెలిపారు. ఇక ఈ దాల్ కష్కన్

తయారీలో నూనెను వాడలేదు. ఆ స్థానంలో బంగారం పూతను ఉపయోగించారు. అయితే ఈ దాల్ కష్కు తయారీకి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారుతుండటంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. బంగారంతో తయారు చేసిన దాల్ కర్రీ శరీరంలో ఎలా వెళ్తుందని.. ప్రశ్నిస్తున్నారు. ఇక మరికొందరు నెటిజన్లు.. ఈ దాల్ కర్రీని తినాలా లేక భద్రంగా దాచుకోవాలా అని అడుగుతున్నారు. వెల్‌కమ్ టు హెవీ మెటల్ పాయిజన్ అంటూ మరొకరు కామెంట్ చేశారు. రేడియం కా తడ్కా ప్రయత్నించండి అని మరొకరు ట్వీట్ చేశారు. ప్రజలు రోజు రోజుకూ పిచ్చివాళ్లు అయిపోతున్నారన మరో నెటిజన్ ఫైర్ అయ్యాడు. ఇక దుబాయ్‌లో ఆహార పదార్థాల్లో బంగారాన్ని కలిపి వండడం చాలా సర్వసాధారణం. ఐస్‌క్రీమ్‌ల నుంచి చాక్లెట్ల వరకు.. అన్ని రకాల ఆహార పదార్థాల్లో బంగారం పొడిలా చేసి ఉపయోగిస్తారు. హార్డ్ రాక్ కేఫ్‌లో బంగారు బర్గర్‌లను తయారు చేస్తారు. ఆ కేఫ్‌లో స్టీక్ ప్యాటీ అనే బర్గర్‌ను 24 క్యారెట్ల బంగారంతో తయారు చేస్తారు. ఇక స్కూపీ అనే మరో రెస్టారెంట్‌లో బంగారంతో తయారు చేసిన బ్లాక్ చార్‌కోల్ ఐస్‌క్రీమ్ దొరుకుతుంది. ఈ ఐస్‌క్రీమ్ ధర 3 వేల దిర్హామ్‌లు అంటే భారత కరెన్సీలో అక్షరాలా రూ.67715 ఉంటుంది. ఇక సాహ్నా ఎడ్డార్ రెస్టారెంట్‌లో బంగారు ట్రే, బంగారు స్పూన్, గోల్డెన్ బోన్ చైనా కప్‌పై 24 క్యారెట్ల బంగారంతో కాఫీ తయారు చేస్తారు.

విమానం వదిలేసి డెలివరీ చేసిన పైలట్.. చివరికి ఏం జరిగిందంటే?

విమానంలో ప్రయాణించే ప్రయాణికులకు.. ప్రయాణం మధ్యలో అస్వస్థత, అనారోగ్యం రావడం జరుగుతూనే ఉంటాయి. అలాంటి సమయంలో విమానంలో ఉండే సిబ్బంది వారికి చికిత్స అందిస్తూ ఉంటారు. ఇంకా ఏవైనా పెద్ద ఆరోగ్య సమస్యలు ఎదురైతే అత్యవసర ల్యాండింగ్ చేసి వారిని హాస్పిటల్‌కు తరలిస్తారు. కానీ తాజాగా ఓ విమానంలో ప్రయాణిస్తున్న గర్భిణీకి పురిటి నొప్పులు రావడంతో పైలట్ వచ్చి డెలివరీ చేయడం ప్రస్తుతం సంచలనంగా మారింది. ఇంతకీ ఈ సంఘటన ఎక్కడ జరిగింది. డెలివరీ తర్వాత ఆ తల్లీబిడ్డలు ఎలా ఉన్నారు. అసలు ఆ పైలట్ డెలివరీ ఎలా చేశారు. విమానం గాల్లో ఉండగా అనారోగ్య సమస్యలు తలెత్తడం, హెల్త్ ఎమర్జెన్సీ రావడం మనం ఇప్పటివరకు ఎన్నోసార్లు చూశాం. అలాంటి సమయంలో ఆ విమానంలో ఉన్న ప్రయాణికుల్లో ఎవరైనా డాక్టర్లు ఉంటే ప్రథమ చికిత్స చేసి వారి ప్రాణాలు కాపాడిన సంఘటనలు చాలానే ఉన్నాయి. డాక్టర్లు ఎవరూ లేకపోతే ఆ విమానాన్ని దగ్గర్లో ఉన్న ఎయిర్‌పోర్టుల్లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేసి.. వారిని హుటాహుటిన ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తూ ఉంటారు. అయితే తాజాగా విమానంలో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికురాలికి ఆ విమానం గాల్లో ఉండగా.. పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో ఆ విమానాన్ని నడుపుతున్న పైలట్ రంగంలోకి దిగాడు. ఆ మహిళకు ప్రసవం చేసి బిడ్డను బయటికి తీశాడు. దీంతో ఆ విమానంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు అంతా ఆ పైలట్ చేసిన పనికి ప్రశంసల జల్లు కురిపించారు. పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ మహిళకు విమానంలోనే ఓ పైలట్ సక్సెస్‌ఫుల్‌గా డెలివరీ చేసి.. తల్లీబిడ్డలను కాపాడాడు. తైవాన్ నుంచి బ్యాంకాక్‌కు బయల్దేరిన వీట్‌జెట్‌కు చెందిన ఒక విమానంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆ విమానం గాల్లోకి ఎగిరిన కొద్ది సేపటికి అందులో ప్రయాణిస్తున్న ఓ గర్భిణీకి నొప్పులు ప్రారంభం అయ్యాయి. ఆ తర్వాత ఆ పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో బాత్‌రూంకు వెళ్లింది. అయితే ఆమె పరిస్థితిని చూసిన విమాన సిబ్బంది.. విషయాన్ని ఆ విమానం పైలట్ అయిన జాకరిన్‌కు తెలిపారు. అయితే ఆ విమానం ల్యాండింగ్ కావడానికి సమయం ఉండటం, ఆ విమానంలో ఎవరూ డాక్టర్లు అందుబాటు లో ఉండకపోవడంతో వెంటనే ఆ విమానం నడిపే బాధ్యతను జాకరిన్ తన కో-పైలట్‌కు అప్పగించాడు. వెంటనే తనకు తెలిసిన డాక్టర్లకు ఫోన్ చేసిన జాకరిన్.. గర్భిణీ పరిస్థితిని వారికి వివరించాడు. ఈ క్రమంలోనే వారు ఇచ్చిన సూచనలతో ఈ మహిళకు ప్రసవం చేయడం ప్రారంభించాడు. ఆ డాక్టర్లు చెప్పిన సూచనలు, విమా నంలో ఉన్న ఇతర ప్రయాణికుల సహాయంతో ఆ మహిళకు విజయవంతంగా ప్రసవం చేసి.. మగబిడ్డను బయటికి తీశాడు. దీంతో ఆ విమానంలో ఉన్న ప్రయాణికులు అంతా జాకరిన్ చూపించిన సమయ స్ఫూర్తికి ప్రశంసలు కురిపించారు. ఇక విమానం బ్యాంకాక్‌కు చేరుకోగానే.. ఆ తల్లీబిడ్డను ఆస్పత్రికి తరలిం చి తర్వాతి చికిత్స అందించారు. ప్రస్తుతం వారిద్దరూ సురక్షితంగా ఉన్నారని డాక్టర్లు తెలిపారు. ఇక ఆ విమానం గాల్లో ఉండగా.. జన్మించిన మగ శిశువుకు 'స్కై బేబీ' అని పేరు కూడా పెట్టారు. ఈ విషయాన్ని జాకరిన్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడిం చాడు. తాను 18 ఏళ్లుగా పైలట్‌గా విధులు నిర్వర్తి స్తున్నా.. ఎప్పుడూ ఇలాంటి సంఘటనలు ఎదురుకా లేదని తెలిపాడు. అయినప్పటికీ డాక్టర్ల సహాయంతో ఆ మహిళకు సక్సెస్‌ఫుల్‌గా డెలివరీ చేసినట్లు చెప్పాడు. 2020 లో ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ ట్రావెల్ మెడిసిన్ నిర్వహించిన ఓ అధ్యయనం ప్రకారం.. 1929 నుంచి 2018 మధ్య విమానాల్లో ఇలాంటి డెలివరీ ఘటనలు జరిగాయి. అందులో మొత్తం 74 మంది చిన్నారులు జన్మించగా.. వారిలో 71 మంది సురక్షితంగా ఉన్నట్లు వెల్లడైంది.

తెలుగుదేశం పార్టీ సుపరిపాలనలో సాగునీటి వనరుల అభివృద్ధికి మహర్దశ

మైదుకూరు, ఉదయం ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మైదుకూరు నియోజకవర్గంలోనీ తెలుగుగంగ, కేసీ కాలువతో పాటు చిన్ననీటిపారుదల శాఖ పరిధిలో రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. అభివృద్ధిలో భాగంగా నియోజకవర్గంలో ఆయకట్టుకు అనుగుణంగా నిధుల కేటాయింపునకు ప్రభుత్వం అనుమతి తెలిపింది. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలుగుగంగ, కేసీ కాలువ, చిన్ననీటిపారుదల శాఖ అధికారులతో చర్చించి ఆయకట్టు పరిధిలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. తెలుగుగంగ పరిధిలో 11 పనులకు రూ.136.25 లక్షలు, కేసీ కాలువ పరిధిలో 15 పనులకు రూ.89.95 లక్షలు, చిన్ననీటిపారుదల శాఖ పరిధిలో మైదుకూరు ఎర్రచెరువుతో పాటు బ్రహ్మంగారి మఠం మండలంలోని మరో 8 చెరువుల పునరుద్ధరణ పనులకు రూ.73.80 లక్షలు ఖర్చు చేయనున్నారు. కేసీ కాలువ ఆయకట్టుకు మంజూరైన నిధులకు సంబంధించి రూ.10 లక్షలలోపు పనులను సాగునీటి వినియోగదారుల సంఘాలతో, రూ.10 లక్షలు పైబడితే టెండర్ ప్రక్రియ ద్వారా చేపట్టనున్నట్లు డీఈఈ పుల్లయ్య తెలిపారు.

మోడల్‌తో తెలంగాణ అభివృద్ధి: సీఎం రేవంత్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

ఆధునీకరణ పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డ ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ఏరియాను మాన్యూఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు.

తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారురాలి ఇంటికే అందజేసిన బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

బద్వేలు ఉదయం ప్రతినిధి

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదవాడి పెన్నిధి అని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. శనివారం కాశినాయన మండలం ఉప్పులూరు గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొంది మృతి చెందిన లక్ష్మీ ప్రసన్న కుమారుడు కి మంజూరైన రూ.66,000 సీఎంఆర్ఎఫ్ చెక్కును నేరుగా ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ.. గతంలో చెక్కుల కోసం నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితికి భిన్నంగా నేడు పారదర్శక పాలనతో లబ్ధిదారుల ఇంటికే సాయం చేరుతోందన్నారు. ఆరోగ్యశ్రీలో కవర్ కాని కేసులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా తక్షణ సాయం అందిస్తున్నామని, ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ గురువి రెడ్డి, మాజీ ఎంపీటీసీ పోలిరెడ్డి, టీడీపీ నేతలు విజయ్ కుమార్ రెడ్డి, దుగ్గిరెడ్డి, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలకు పోషకాహారం అందించిన గోగులపాటి రాజు ఆదర్శనీయులు

తెలుగు రైతు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పరుచూరి

అమరావతి, మే 9 తేదీ

సృష్టిని సృష్టించనున్న గర్భిణీలకు పోషకాహారం అందించిన గోగులపాటి రాజు ఆదర్శనీయులని బలమైన పోషకాహారాన్ని రెండు సంవత్సరాలుగా పంపిణీ చేస్తున్న జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ సేవలు మరువలేమని తెలుగు రైతు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ,బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోగులపాటి రమాదేవి,రాజు దంపతుల సహకారంతో శనివారం గర్భిణీలకు వారి సహాయకులకు భోజనంతోపాటు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈసందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అన్న సంకల్పంతో గర్భిణీలకు రెండు సంవత్సరాల నుండి పోషకాహారాన్ని అందిస్తున్న జన చైతన్య సమితి నిర్వాహకులు అభినందనీయులని అన్నారు. గర్భిణీలకు పౌష్టికాహారం అందించటానికి మంచి మనసుతో ముందుకు వచ్చిన గోగులపాటి రాజు కుటుంబ సభ్యులు ఆదర్శనీయులని అన్నారు. రాజు మాట్లాడుతూ సామాజిక సేవలో జనచైతన్య సమితి దశాబ్దాల కాలంగా చేస్తున్న సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో జనచైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు దాసరి విజయ్ బెన్నిబాబు, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,వాకా ప్రవీణ్ కుమార్,అందే నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు. భోజనంతోపాటు కోడిగుడ్లు,యాపిల్ కాయలు,దానిమ్మకాయలు, అరటి పండ్లు,డ్రైఫ్రూట్ లడ్లు, కొబ్బరితో తయారుచేసిన ఉండలు,ఖర్జూర పళ్ళు వేరుశనగ విత్తనాలతో తయారుచేసిన వేరుశనగ ఉండలను పంపిణీ చేశారు

తిరుమల తిరుపతి దేవస్థానం

ఆగస్టు నెల దర్శన కోటా విడుదల వివరాలు

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

ఆగస్టు నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరా లను టీటీడీ ప్రజా సంబంధాల ముఖ్య అధికారి విడుదల చేసిన వాటిలో ఈ విధంగా ఉన్నాయి. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల(సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన కోటాను మే 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి. 21న ఆర్జిత సేవా టికెట్ల విడుదలకల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 21న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది. అదే విధంగా వార్షిక పవిత్రోత్సవాల (23-08-26 నుండి 25-08-26) టికెట్లను కూడా మే 21 ఉదయం 10గం. ఆన్లైన్ లో విడుదల చేయనున్నారు. వర్చువల్ సేవల కోటా విడుదలవర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 23న అంగ ప్రదక్షిణ టోకెన్లు విడుదలఅంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. శ్రీవాణి దర్శన కోటా విడుదలశ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు. వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా...వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది25న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదలప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 25న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల...తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 25న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

బంగారు గొలుసు చోరీ కేసులో ముద్దాయి అరెస్ట్

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని దొర్నిపాడు మండలం కొండాపురం గ్రామంలో ఏప్రిల్ 29 వ తేదీన రామలక్ష్మమ్మ అనే వృద్ధురాలు మెడ లోని 6 లక్షల విలువ చేసే 4.2 తులాల బంగారు గొలుసును చోరీ చేసిన దొంగను వ్యక్తులను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. డి.ఎస్.పి. శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు అదే గ్రామానికి చెందిన జగన్మోహన్ రెడ్డి అనే వ్యక్తి భూసార పరీక్షలు చేయడానికి వచ్చినట్టు ఆమెను ఆమెను బెదిరించి మెడలోని గొలుసును చేరు చేశాడన్నాడు. రూరల్ సీఐ రమణ, దొర్నిపాడు ఎస్సై ఎస్సై శ్రీకాంత్ ఈ కేసులో కృషిచేసి పది రోజుల వ్యవధిలోని నిందితుడిని పట్టుకోవడం జరిగిందని అభినందించారు. నిందితుని రిమాండ్ కు పంపుతున్నట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

మురికి కాలువ నిర్మాణ పనులు పరిశీలించిన కమిషనర్ నరసింహారెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో పద్మావతమ్మ హాస్పిటల్ నుండి పూలే విగ్రహం వరకు 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న ప్రధాన డ్రైన్ నిర్మాణ పనులను మున్సిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ పనుల పురోగతిని సమీక్షించి, నిర్ణీత గడువులోపు నాణ్యతతో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ శివారెడ్డి కి సూచించారు. రాబోయే వర్షాలను దృష్టిలో పెట్టుకొని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రత్యేకంగా ఆదేశించారు.

అలాగే పనులు సజావుగా కొనసాగేందుకు ప్రజలు కాంట్రాక్టర్ కు సహకరించాలని, అలాగే కాంట్రాక్టర్ కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని కమీషనర్ సూచించారు. ఇరువురు పరస్పర సహకారంతో పనులను సమయానికి పూర్తి చేయాలని పేర్కొన్నారు. నిర్మాణ సమయంలో ప్రజలకు లేదా కాంట్రాక్టర్ కు ఎటువంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు.

పెబళగుంద, ఉదయం న్యూస్:

మండల కేంద్రంలో స్థానిక 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీ అగ్రహారం ఆంజనేయ స్వామి,కోట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ముందుగా ఉదయం నుంచి స్వామివారికి జలభిషేకం,పంచామృత అభిషేకం,బిల్వార్చన,ఆకుపూజ ,దేవునికి పెద్ద ఎత్తున పూల మాలతో అలంకరించారు. అలాగే భక్తులు అనుకున్న మొక్కుబడులు తీర్చుకున్నారు. దేవాలయనీకి వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

చాగలమర్రిలో వైభవంగా జాంబవంతుని ఆలయం జీర్ణోద్ధరణ కార్యక్రమం

ఉదయం న్యూస్ చాగలమర్రి

నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో గల అతి పురాతనమైన దేవాలయం శ్రీ జాంబవంతుని దేవాలయం. ఈ దేవాలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యములో దేవాలయ జీర్ణోద్ధరణ చేశారు. పూజారులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యములో గణపతిపూజ , పుణ్యహవాచనము , ఋత్విక్కరణం , పంచగవ్యప్రాసన , కలశారాధన , స్వామి వారి పంచామృత అభిషేకాలు , గణపతి ప్రతిష్ట , శ్రీ కృష్ణుని ప్రతిష్ట , సూర్యదేవుని ప్రతిష్ఠ , ప్రధాన ఆలయ శిఖర ప్రతిష్ఠ , హోమాలు జరిపించారు. పూజారి లక్ష్మీకాంత్ శర్మ మాట్లాడుతూ ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో పూజారులు లక్ష్మి కాంత్ శర్మ , పవన్ కుమార్ , సోమనాథ్ శర్మ , చరణ్ కుమార్ ఆధ్వర్యములో జాంబవంతునికి విశేష పూజలు జరిపించి ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమాలు నిర్వహించారు. పూజ అనంతరం తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడ్డు వేణుగోపాల్ రెడ్డి , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో సైబర్ మోసం

శ్రీశైల మహా క్షేత్రంలో సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. నకిలీ వెబ్సైట్లతో సైబర్ మోసగాళ్లు. భక్తుల నిలువుగా దోచుకుంటున్నారు. తాజాగా ఢిల్లీకి చెందిన ఆనంద్ కుమార్ మల్లికార్జున్ సదన్ లో ఏసీ గదులను ఓ వెబ్సైట్ ద్వారా బుక్ చేసుకున్నారు ఇందుకోసం పేటియం ద్వారా 15 వేల రూపాయలు చెల్లించారు. సంబంధిత యాత్రికులు గదుల కోసం సంప్రదించగా అక్కడ గదులు బుకింగ్ జరగలేదని తెలిసింది. దీంతో బాధితులు మోసపోయారు గుర్తించారు

అధ్వానంగా మారిన రహదారికి మరమ్మతులు చేపట్టాలి

(అరకులోయ ఉదయం న్యూస్)

30 ఏళ్లుగా నిర్మించిన తారు రోడ్డు ధ్వంసమై నీటి కుంటల తలపిస్తున్నాయి గుంతలమయమైన రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చెపట్టాలని గిరిజనులుడిమాండ్ చేశారు అరకులోయ మండలం సుంకరమెట్ట జంక్షన్ నుండి పెద్దపాడు జంక్షన్ వరకు ఉన్న తారు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం గిరిజనులు పత్రిక విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రానికి పలు పనుల నిమిత్తం ప్రయాణికులు రైతులు కళాశాల పాఠశాల విద్యార్థులు తదితరులు రాకపోకలు సాగిస్తారని తెలిపారు సుంకరమెట్ట జంక్షన్ నుండి మాడగడ కొత్తవలస పెదపాడు జంక్షన్ వరకు కంకర తేలిన రోడ్డు గుంతలమయంగా మారిందని దీంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం. అధికారులు రోడ్డు మరమ్మతులు చేయాలని గిరిజనులు డిమాండ్ చేశారు

రాయపురెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి

బద్వేల్ నియోజకవర్గం , బద్వేల్ టౌన్ ఎన్జీఓ కాలనీలో రాయపురెడ్డి రామిరెడ్డి- శ్రీదేవి నూతన గృహప్రవేశ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గృహప్రవేశం చేసిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, కొత్త ఇంటిలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

హోరాహోరీగా సాగిన 'ఈ. అనసూయమ్మ మెమోరియల్' క్రికెట్ టోర్నమెంట్

క్రీడాకారులను ఉత్సాహపరిచిన టీడీపీ యువనాయకులు ఈబిజి రాజేంద్ర గౌడ్

హోళగుంద ఉదయం న్యూస్

మండల కేంద్రంలో నిర్వహిస్తున్న 'ఈ. అనసూయమ్మ మెమోరియల్' క్రికెట్ టోర్నమెంట్ క్రీడాభిమానులను విశేషంగా ఆకట్టుకుంటూ ఉత్కంఠభరితంగా కొనసాగుతోంది. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ సహకారంతో నిర్వహిస్తున్నఈ పోటీలు గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తున్నాయి.

శనివారం జరిగిన మ్యాచ్‌లో మాక్స్ 11 మరియు వందవగలి జట్లు తలపడ్డాయి. ఇరు జట్ల ఆటగాళ్లు చివరి వరకు పోరాడటంతో మ్యాచ్ హోరాహోరీగా సాగి ప్రేక్షకులను అలరించింది.

మ్యాచ్ ప్రారంభానికి ముందు టాస్‌ను టీడీపీ మాజీ మండల కన్వీనర్ వీరన్న గౌడ్ నిర్వహించా రూ అనంతరం క్రీడాకారులను నాయకులు అభినందించి ఉత్సాహాన్ని నింపారు.

ఈ కార్యక్రమానికి టీడీపీ యువనాయకుడు ఈబీజీ రాజేంద్ర గౌడ్ , టీడీపీ మాజీ మండల కన్వీనర్ వీరన్న గౌడ్ , టీడీపీ యువనాయకుడు ఈబీజీ భువనేష్ గౌడ్ టీడీపీ మండల తెలుగు యువత అధ్యక్షుడు బకాడి వీరేష్ టీడీపీ మండల మైనారిటీ అధ్యక్షుడు ముల్లా మోయిన్ , టీడీపీ మండల మైనారిటీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహమాన్ తిమ్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారుఈ సందర్భంగా టీడీపీ యువనాయకుడు రాజేంద్ర గౌడ్ గారు మరియు నాయకులు మాట్లాడుతూ.. ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్లు గ్రామీణ ప్రాంతాల్లోని యువత ప్రతిభను వెలికితీస్తాయనిక్రీడలు యువతలో క్రమశిక్షణతో పాటు ఐక్యతాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

నేడు తెలంగాణ లో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా నేడు తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా.
తెలంగాణ రాష్ట్రంలో రూ"9.400 కోట్ల విలువైన వివిధ మౌలిక సదుపాయాలు పారిశ్రామిక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్నారు. దీనిలో భాగంగా.రూ 2.360 కోట్లతో జహీరాబాద్ ఇంటి గ్రేటెడ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి శంకుస్థాపన చేయనున్నారు.
ప్రధాని మోడీ సభ ఏర్పాట్లకు సంబంధించి పార్టీ రాష్ట్ర నేతల మధ్య సమన్వయం సంపూర్ణంగా ఉంది ముఖ్య నేతలంతా మమేకమై ప్రచారం చేస్తున్నారు.అన్ని ప్రాంతాలకు వెళ్లి సభకు తరలిరావాలని పిలుపునిస్తున్నారు.
గోడలపై వాల్ రైటింగ్,బైక్ ర్యాలీలు ఇలా ఊరు వాడ పండగ వాతావరణం లో జనాన్ని ఆహ్వానిస్తున్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా సభా ప్రాంగణం మొత్తం జర్మన్ టెంట్లు వేసి ప్రజలకు మంచినీరు,మజ్జిగ ప్యాకెట్లు,విరివిగా ఏర్పాటు చేస్తున్నారు.నరేంద్ర మోడీ రాకతో మహా నగరం కాస్తా మొత్తం కాషాయమ యం కానుంది.
జన సమీకరణ కోసం బిజెపి శ్రేణులు ప్రత్యేక రైళ్లు,ప్రైవేటు బస్సులు ఏర్పాటు చేశారు.

బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమారుడి పై పోక్సో కేసు..తెలంగాణ రాజకీయాల్లో కలకలం

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి సాయి భగీరధ్‌పై పోక్సో కేసు నమోదు కావడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మైనర్ బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదు ప్రకారం,17 ఏళ్ల మైనర్ బాలికకు మద్యం తాగించి లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆరోపించారు. మొయినాబాద్ ప్రాంతంలోని ఫార్మ్ హౌస్‌తో పాటు మరో రెండు ప్రాంతాల్లో ఈ ఘటనలు జరిగినట్లు బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకు వివరించినట్లు సమాచారం.
ఈ కేసులో భారతీయ న్యాయ సంహిత బిఎన్ఎస్ సెక్షన్లు 74, 75తో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 11 తీ/ఇ 12 కింద బండి సాయి భగీరధ్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిసింది.ప్రస్తుతం పోలీసులు బాధితురాలి వాంగ్మూలం,కాల్ డేటా,డిజిటల్ ఆధారాలు,మెడికల్ సంబంధిత వివరాలను సేకరిస్తున్నట్లు సమాచారం.
ఇక బాధితురాలి తల్లిదండ్రులు సంచలన ఆరోపణలు చేస్తున్నారు.తమ కుమార్తెపై మానసిక ఒత్తిడి పెరగడంతో రెండు సార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అలాగే కేసు నుంచి తప్పించుకునేందుకు తమ కూతురిపైనే తప్పుడు కేసులు పెట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు.
అయితే ఈ వ్యవహారంపై బండి సంజయ్ వర్గం పూర్తిగా భిన్నమైన వాదన వినిపిస్తోంది. ఇది రాజకీయ ప్రేరేపిత"హనీ ట్రాప్"వ్యవహారమని,తమ వద్ద నుంచి రూ.5 కోట్ల డిమాండ్ చేశారని చెబుతున్నారు.రాజీ ప్రయత్నాల్లో భాగంగా రూ.50 వేల రూపాయలు ఇచ్చినట్లు కూడా ప్రచారం జరుగుతోంది.
అయితే"ఎలాంటి తప్పు చేయనప్పుడు డబ్బులు ఎందుకు ఇచ్చారు?అన్న ప్రశ్న ఇప్పుడు సోషల్ మీడియాతో పాటు రాజకీయ వర్గాల్లోనూ చర్చకు దారి తీస్తోంది.ఈ అంశంలో నిజానిజాలు పోలీసు దర్యాప్తులోనే తేలాల్సి ఉంది.ప్రస్తుతం ఈ కేసు రాజకీయంగా కూడా వేడెక్కుతోంది.అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటుండగా,సోషల్ మీడియాలో ఈ వ్యవహారం వైరల్‌గా మారింది.

కటిక చీకట్లో కారు దీపం లాంటిది కాళేశ్వరం ప్రాజెక్టు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

మేడిగడ్డ మరమ్మతులు చేతగాక, తమ్మిడిహట్టి వద్ద కాంగ్రెస్ డ్రామాలు.150 మీటర్లకు ఒప్పందం జరిగితే కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో తట్టెడు మట్టైనా ఎందుకు తీయలేదు,కాంగ్రెస్ మంత్రులకు ప్రాజెక్టులపై కనీస అవగాహన లేదు..ఎవరికి తోచినట్లు వాళ్లు మాట్లాడుతున్నారు.పక్క రాష్ట్రాలకు బహిరంగ లేఖలు రాస్తూ రెచ్చగొట్టడం మానేసి, కేసీఆర్ లా ఆ రాష్ట్రాలను మెప్పించి తెలంగాణ ప్రయోజనాలు సాధించడం నేర్చుకోండి.ఎల్ నినో ముప్పుతో రాబోయే కరువును ఎదుర్కోవాలంటే, తక్షణమే మేడిగడ్డ పిల్లర్లకు రిపేర్లు చేసి రైతాంగానికి సాగునీరు అందించాలి.బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్. తమ్మిడిహట్టి ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని, బీఆర్ఎస్ పై చేస్తున్న దుష్ప్రచారాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డ వద్ద కుంగిన రెండు పిల్లర్లకు మరమ్మతులు చేయకుండా రాష్ట్ర ప్రయోజనాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం గాలికి వదిలేసిందని, వచ్చే ఏడాది రాబోయే కరువును ఎదుర్కోవాలంటే మేడిగడ్డ రిపేర్లు వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.
మాజీ మంత్రి హరీశ్ రావు కామెంట్స్:ఆదిలాబాద్ జిల్లా తమ్మిడిహట్టి వద్ద కాంగ్రెస్ మంత్రుల హడావిడి చూసిన తర్వాత ఒక విషయం అర్థమవుతోంది..పని తక్కువ ప్రచారం ఎక్కువ. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు వాగుడు తప్ప చేతలు శూన్యం.ఎల్ నినో ప్రభావంతో కరువు వస్తుందని తెలిసినప్పుడు హడావిడిగా బాయి తవ్వినట్లు కాకుండా, ముందస్తుగా మేడిగడ్డ రిపేర్లు చేయాలి.
కానీ దాన్ని వదిలేసి తమ్మిడిహట్టి కడుతున్నట్లు పేపర్లకు ఫోజులిస్తున్నారు. కురచ బుద్ధితో బీఆర్ఎస్ పై బురద జల్లే కార్యక్రమం తప్ప వారు చేస్తున్నది శూన్యం.మీటర్ల ఎత్తులో నిర్మాణానికి ఒప్పందం జరిగిందని మంత్రి వివేక్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. ఒక మంత్రి హోదాలో ఉండి ప్రజలు ఏమనుకుంటారన్న సోయి లేకుండా ఇంత పిచ్చి అబద్ధం మాట్లాడొచ్చా.నిజంగానే ఒప్పందం ఉంటే, ఉమ్మడి రాష్ట్రంలో ఏడున్నరేండ్లు అధికారంలో ఉండి కూడా తట్టెడు మట్టైనా ఎందుకు తవ్వలేదు.

శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం

ఉదయం ప్రతినిధి .

సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ సందర్భంగా మే 11వ తేదీన దేవస్థానంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు తెలియజేశారు.
సోమనాథ ఆలయంపై దాడి జరిగి 1000 సంవత్సరాలు మరియు దాని పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా భారతప్రభుత్వ సాంస్కృతికశాఖ దేశవ్యాప్తంగా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరున పలు కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు.
ఇందులో భాగంగా రాష్ట్ర దేవదాయశాఖ ఉత్తర్వుల మేరకు మే 11వ తేదీన శ్రీశైలదేవస్థానంలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.
ఈసందర్భంగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లుగా వారు తెలియజేశారు. ఇందులో భాగంగానే మే 11 వ తేదీన ఉదయం గం. 7.00ల నుంచి గంగాధరమండపం వద్ద కలశయాత్ర ఉంటుందన్నారు. గంగాధరమండపం ప్రారంభమయ్యే ఈ కలశయాత్ర నందిమండపం వరకు, అక్కడి నుంచి మల్లికార్జునసదన్ మీదుగా బయలువీరభద్రస్వామి ఆలయం వరకు మరియు అక్కడి నుంచి తిరిగి గంగాధర మండపం వరకు ఈ కలశయాత్ర నిర్వహించబడుతుందన్నారు. అనంతరం పంచాక్షరీ మంత్రలేఖనానికి భక్తులకు పుస్తకాలను అందజేయడం జరుగుతుందన్నారు. తరువాత గంగాధర మండపం వద్ద గల ఏర్పాటు చేయనున్న వేదికపై గం. 10.00లకు ఎల్.ఈ.డి స్క్రీన్ నందు జాతీయ కార్యక్రమ ప్రదర్శన ఉంటుందన్నారు.
కాగా సాయంకాలం గంగాధర మండపం వద్ద ఏర్పాటు చేయనున్న వేదిక వద్దనే గం.5.30ల నుంచి శివభజనలు, భక్తిరంజని కార్యక్రమాలు ఉంటాయన్నారు. తరువాత సాయంత్రం గం. 6.30లకు ఓంకారం ప్రాశస్త్యంపై ధార్మిక ప్రవచనం అనంతరం ఓంకార మంత్రజపం ఉంటుందన్నారు. కార్యక్రమం అనంతరం రాత్రి గం. 7.30ల నుంచి పేరిణి శివతాండవం ప్రదర్శన ఉంటుందన్నారు. కావున భక్తులందరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారివారు తెలియజేశారు.

శిథిలావ్యవస్థ కు చేరుకున్న పలు కాలనీల రోడ్లు స్పందించని కూటమి ప్రభుత్వం

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నీటి మూటలయ్యాయి:సిపిఐ

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు పట్టణంలో పలు ప్రధాన కాలనీలలో సిసి రోడ్లు శిథిల వ్యవస్థకు చేరుకున్నాయని వాటి స్థానంలో నూతన సీసీ రోడ్లు వేయడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) పట్టణ కార్యదర్శి జి రంగన్న, సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్ తెలిపారు.
అనంతవరం శనివారం పట్టణ నడిబొడ్డున ఉన్న లక్ష్మీ పేట, వేణు విద్యాలయం స్కూల్,లైన్ లో పాడైపోయిన సిసి రోడ్డు స్థానంలో నూతన సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని ఆ కాలనీ మహిళలతో నిరసన వ్యక్తం చేయడం జరిగిందని వారు తెలిపారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో 34 వ వార్డులో వేణు విద్యాలయం స్కూల్ లైన్ లో రోడ్డు పరిస్థితి దయనీయంగా ఉందని, ఈ రహదారి నడవడానికి వీలు లేకుండా గుంతలతో ప్రమాదకరంగా మారిందని ఈ రోడ్డులో నిత్యం వెళ్లాలంటే విద్యార్థులకు,వృద్ధులకు ,కాలనీ ప్రజలకు నరకం కనిపిస్తుందని,గర్భిణీలు స్త్రీలు చికిత్సకు హాస్పటల్ కి వెళ్లాలంటే ఈ రోడ్డు కు ఆటో కుడా రానటువంటి పరిస్థితి ఉందని,ఇంత అధ్వానంగా ఉన్న రోడ్డు మరొకటి లేదని వారు తెలిపారు.
మున్సిపల్ అధికారులకు అనేకసార్లు విజ్ఞప్తి,వినతి, పత్రాలు ఇచ్చిన స్పందించకపోవడం బాధాకరమని పన్నుల విషయంలో మాత్రం ముక్కుపిండి బలవంతంగా పన్ను వసూలు చేస్తున్నారే తప్ప ఈ కాలనీ ప్రజలకు నడవడానికి కనీసం రోడ్డు కూడా వేయలేదని, మున్సిపల్ అధికారులు
తక్షణమే నూతన సిసి రోడ్డు వేసి నరకం నుండి విముక్తి కలిగించాలని వారు తెలిపారు.
కూటమి ప్రభుత్వ నాయకులు అసెంబ్లీ ఎన్నికల లో అధికారంలో వస్తే రెండు నెలలు లో రోడ్డు వేస్తామని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చి ఓట్లు వేయించుకోవడం జరిగిందని, కానీ గెలిచిన తర్వాత కనీసం ఆ కాలనీ వైపు కన్నెత్తి చూడడం లేదని కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వ నాయకులపై విమర్శలు చేయడం జరుగుతుందని, కాబట్టి స్థానిక ఎన్నికల లోపు ఈ కాలనీకి నూతన సిసి రోడ్డు వెయ్యకపోతే కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని కాలనీ ప్రజలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మల్లికార్జున గౌడ్ వీరేష్,నరసింహులు,జాఫర్ పటేల్, మరియు కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో ఫాంహౌజ్ డ్రగ్స్ కేసులు మాకు తెలియదు

రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం కల్ల: బండి సంజయ్ కుమార్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అహంకారంవల్లే ఆయన తండ్రి కేసీఆర్ ఫాంహౌజ్‌కు పరిమితమయ్యారని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. కేటీఆర్‌ను చూసి బీఆర్ ఎస్ కార్యకర్తలే అసహ్యించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ప్రధాని రాక సందర్భంగా బండి నేతృత్వంలో ఆర్టీసీ ఎక్స్‌రోడ్ నుంచి అమీర్‌పేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేటీఆర్ మాదిరిగా దోచుకోవడం నాకు తెలియదు. రైతులకు బేడీలు వేసి అరిగోస పెట్టడం నాకు తెలియదు..డ్రగ్స్ తీసుకోవడం నాకు తెలియదు..కాళేశ్వరం, ఈ-ఫార్ములా, విద్యుత్ కొనుగోళ్ల అవినీతి మాకు తెలియదు..ఫాంహౌజ్ డ్రగ్స్ కేసులు మాకు తెలియదు, మంది కొంపలు ముంచడం అసలే తెలియదు, ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకునేలా చేయడం మాకు తెలియదు, మాకు ఏం తెలుసో ప్రజలు నిర్ణయిస్తారు. మీకు ఏం తెలుసో ప్రజలు గ్రహించి మిమ్మల్ని ఓడించారు అని ఎద్దేవా చేశారు. కేటీఆర్ ఇష్టంవచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేటీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అహంకారం చూపించి, ఇప్పుడు అధికారం పోయాక కార్యకర్తల ఇళ్లకు వెళ్లి కాళ్లు మొక్కుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ఏం చేసినా రాష్ట్రంలో ఇక అధికారంలోకి రావడం కల్ల అని అన్నారు. ఎప్పుడు ఎన్నికలొచ్చినా అధికారంలోకి వచ్చేది బీజేపీయేనని పేర్కొన్నారు. ఢిల్లీ నుంచి తాము నిధులు తెస్తుంటే కాంగ్రెస్ నేతలు తెలంగాణ సొమ్మును ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు పంపుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నోటి దురుసుతనమే తమ పార్టీ కార్యకర్తల ఆగ్రహానికి కారణమని బీజేఎల్పీ ఉప నేత పాయల్ శంకర్ అన్నారు.

గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ

బ్రహ్మం గారి మఠం ఉదయం ప్రతినిధి

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం మఠాధిపతులు శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి వారి ఆదేశానుసారం మఠం మేనేజర్ ఈశ్వర చారి గారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పులిహోర పెరుగన్నం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులతో పాటు, నర్సులు, బ్రహ్మంగారిమఠం దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలలో నెలల తరబడి రైతుల పడిగాపులు.

ఉదయం న్యూస్ వనపర్తి.

జిల్లాలో సివిల్ సప్ లై అధికారులు పూర్తిగా విఫలం. క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిశీలించాలి.బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి.
ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి వస్తున్నా రైతుల గోస అ ధికారులకు పట్టదా అని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శనివారం రోజున బిసి నాయకుల సమావేశంలో మండిపడ్డారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎటు చూసినా రోడ్డుపైన మొక్కలు, వడ్లు అరబోసి ఉండడంతో వ్యవసాయ మార్కెట్ కి వెళ్లి కొనుగోలు కేంద్రాలలో అక్కడ పరిశీలించగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న దన్నోజు అరవింద్ చారి ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ వడ్లు, మొక్కజొన్నలు సకాలంలో కొనుగోలు చేయకుండా అధికారులు తాత్సారం చేస్తున్నారన్నారు. నెలల తరబడి కొనుగోలు కేంద్రాలలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కనీసం మౌలిక వసతులు కూడా లేని పరిస్థితుల్లో మార్కెట్ యార్డుల్లో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. నెలలు తరబడి ధాన్యం దగ్గర పడిగాపులు కాసే విధంగా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. చలికి, ఎండకు, వానకు సంబంధం లేకుండా ప్రతి నెల క్రమం తప్పకుండా ప్రభుత్వం అధికారులకు వేతనాలు చెల్లిస్తుంటే, రైతులు మాత్రం ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి కూడా నెలల తరబడి నిరీక్షించాల అని ప్రశ్నించారు. కేవలం పైపై సమీక్షలు చేస్తే సరిపోదని, అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని నిలదీశారు. జిల్లాలో సివిల్ సప్లై వ్యవస్థ సక్రమంగా పని చేసి రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని, అలా జరగనప్పుడు దళారులు రైతులను నిలువున ముంచి తక్కువ ధరలకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని, తక్షణమే ధాన్యం కాంటాలు చేసి ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేయాలని లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి హెచ్చరించారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు యశ్వంత్ గౌడ్, శివ, శేఖర్, రాజు, మహేందర్ నాయుడు, అంజి యాదవ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

20% ఉద్యోగులకు 'క్లౌడ్‌ఫ్లేర్' లేఆఫ్‌లు

ప్రముఖ సైబర్ సెక్యూరిటీ సంస్థ 'క్లౌడ్‌ఫ్లేర్' తమ లేఆఫ్‌లను ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ సిబ్బందిని 20శాతం మేర తగ్గించుకుంటున్నట్లు వెల్లడించింది. కంపెనీలో ఏఐ వినియోగం భారీగా పెరగడం వల్లే ఈ తొలగింపుల ప్రక్రియ చేపట్టినట్లు తెలిపింది. ఈమేరకు ఉద్యోగులకు ఇంటర్నల్ మెమో పంపింది. దాదాపు 1100 మందికి పైగా ఉద్యోగులను 'క్లౌడ్‌ఫ్లేర్' తొలగించనుంది. "గత మూడు నెలల్లో కంపెనీ ఏఐ వినియోగం 600 శాతానికి పైగా పెరిగింది. ఇంజినీరింగ్, ఫైనాన్స్, హెచ్ఆర్, మార్కెటింగ్ విభాగాల్లో నిత్యం వేల సంఖ్యలో ఏఐ ఏజెంట్లను వినియోగిస్తున్నాం. ఏఐ సామర్థ్యాన్ని మరింత అందిపుచ్చుకోవాలనే ఉద్దేశంతోనే కంపెనీ ఈ పునర్ వ్యవస్థీకరణ చర్యలు చేపట్టింది. అంతేగానీ, ఉద్యోగుల పనితీరుతో దీనికి ఎలాంటి సంబంధం లేదు" అని క్లౌడ్‌ఫ్లేర్ తమ మెమోలో పేర్కొంది. లేఆఫ్‌లకు గురైన ఉద్యోగులకు పరిహార ప్యాకేజీ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. కాగా.. క్లౌడ్‌ఫ్లేర్ గురువారమే తన తొలి త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. ఇందులో వాల్‌స్ట్రీట్ అంచనాలను మించి కంపెనీ రాణించింది. అయితే, కొన్ని గంటలకే ఈ లేఆఫ్‌ల వార్తలు బయటకు రావడంతో.. కంపెనీ షేర్లు భారీగా పడిపోయాయి. ఒక ట్రేడింగ్ సెషన్‌లోనే క్లౌడ్‌ఫ్లేర్ షేరు ధర దాదాపు 14శాతం కుంగడం గమనార్హం.

నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

ముంబాయి : దేశీయ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు భగ్గుమనడంతో మన సూచీలు నష్టాల్లో కదలాడాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు అందుకు దోహదం చేశాయి. ఉదయం సెన్సెక్స్ 77,631 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఒక దశలో సూచీలు స్వల్పంగా లాభపడినా.. తర్వాత వెంటనే నష్టాల్లోకి జారుకున్నాయి. చివరకు సెన్సెక్స్ 516 పాయింట్ల నష్టంతో 77,328 వద్ద ముగిసింది. నిఫ్టీ 150 పాయింట్లు కోల్పోయి, 24,176 వద్ద స్థిరపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 94.47 వద్ద ఉంది. నిఫ్టీ సూచీలో టైటాన్ కంపెనీ, అపోలో హాస్పిటల్, ఏషియన్ పెయింట్స్, టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్, అదానీ పోర్ట్స్ షేర్లు రాణించగా.. ఎస్‌బీఐ, కోల్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ స్టాక్స్ నష్టాల్లో కదలాడాయి.

అలెన్ సెంచరీ..

కోల్‌కతా నైట్‌రైడర్స్ ఘన విజయం

దిల్లీ: ఐపీఎల్ 2026లో భాగంగా అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా దిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన దిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 142 పరుగులు చేసింది. అనంతరం ఛేదనకు దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్ 14.2 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. కోల్‌కతా బ్యాటర్లలో ఫిన్ అలెన్ (100; 47 బంతుల్లో 5 ఫోర్లు, 10 సిక్స్‌లు) అజేయ సెంచరీతో అలరించాడు. కామెరూన్ గ్రీన్ (33) నాటౌట్‌గా నిలిచాడు. అజింక్య రహానే (13), అంగ్క్రిష్ రఘువంశీ (1) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. దిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో అక్షర్ పటేల్ ఒక వికెట్ తీసుకున్నాడు. అంతకు ముందు దిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్‌లో పాథుమ్ నిశాంక (50; 29 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) హాఫ్ సెంచరీ చేశాడు. అశుతోశ్ శర్మ (39), కేఎల్ రాహుల్ (23) ఫర్వాలేదనిపించారు. వీరితో పాటు అక్షర్ పటేల్ (11) మినహా మిగతా వారు రెండంకెల స్కోర్‌ను చేయలేకపోయారు. నితీశ్ రాణా (8), సమీర్ రిజ్వీ (3), డ్రిస్టన్ స్టబ్స్ (2), మిచెల్ స్టార్క్ (0) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. విప్రజ్ నిగమ్ (3), లుంగి ఎంగిడి (1) నాటౌట్‌గా నిలిచారు. కోల్‌కతా బౌలర్లలో కార్తిక్ త్యాగి, అనుకుల్ రాయ్ చెరో 2, వైభవ్ అరోరా, సునీల్ నరైన్, కామెరూన్ గ్రీన్ తలో వికెట్ తీసుకున్నారు.

150 ఎయిర్‌బస్ విమానాల కోసం

ఎయిరేషియా భారీ ఆర్డర్

చౌక ధరల విమానయాన సంస్థ ఎయిరేషియా, ఎయిర్‌బస్ ఏ220-300 మోడల్ విమానాలు 150 సమీకరించేందుకు ఆర్డర్ ఇచ్చింది. ఈ లావాదేవీ విలువ 19 బిలియన్ డాలర్లు (దాదాపు రూ. 1.79 లక్షల కోట్లు). ఏ220 విమానాల కోసం ఒక సంస్థ ఇచ్చిన అతిపెద్ద ఆర్డరు ఇదే. కెనడాలోని క్యూబెక్, మిరాబెల్‌లో ఉన్న ఎయిర్‌బస్ ఫ్యాక్టరీలో గురువారం ఈ ఒప్పందాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కెనడా ప్రధాని మార్క్ కార్నీ పాల్గొన్నారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో పెరుగుతున్న ఇంధన ధరలు, నిర్వహణ వ్యయాలను తట్టుకోవడానికి.. విమాన ఇంధనాన్ని సమర్థంగా వినియోగించుకునే ఏ220 విమానాలు కొనుగోలు చేయాలని ఎయిరేషియా నిర్ణయించింది. ఈ విమానాలు తక్కువ కర్బన ఉద్గారాలను విడుదల చేస్తాయి. 160 సీట్ల సామర్థ్యం కలిగిన ఈ విమానాలను, తక్కువ మంది ప్రయాణికులతో కూడా లాభదాయకంగా నడపొచ్చు. చిన్న నగరాలు, సెకండరీ హబ్‌లకు విమాన సేవలు ప్రారంభించడానికి వీలుపడుతుందని సంస్థ పేర్కొంది. భవిష్యత్తులో ఈ ఆర్డరును 300 విమానాల వరకు పెంచుకునే సౌలభ్యం ఎయిరేషియాకు ఉంది. ఈ విమానాల డెలివరీ 2028 నుంచి ప్రారంభమవుతుంది. ఆగ్నేయాసియా, ఆసియా-పసిఫిక్ ప్రాంతాల్లోని గమ్యస్థానాలకు ఏ220 విమానాలను ఎయిరేషియా నడపనుంది. మధ్యస్థ దూర మార్గాలకు ఏ320, ఏ321 విమానాలను, ఐరోపా, ఆస్ట్రేలియా, ఉత్తర అమెరికా వంటి సుదూర మార్గాలకు ఏ330 విమానాలను కేటాయించే అవకాశం ఉందని ఎయిరేషియా సహవ్యవస్థాపకుడు, సలహాదారు టోనీ ఫెర్నాండెజ్ పేర్కొన్నారు. ఈ భారీ ఆర్డరుతో ఎయిర్‌బస్ ఏ220 విమానాల మొత్తం ఆర్డర్ల సంఖ్య 1,000 మార్కును దాటింది. 2026 మార్చి వరకు చూస్తే, 25 విమానయాన సంస్థలకు 501 ఏ220 విమానాలను ఎయిర్‌బస్ అందించింది.

సోషల్ మీడియాలో వ్లాగింగ్ వద్దు..

అర్ష్‌దీప్‌ను ఆదేశించిన బీసీసీఐ



టీమ్‌ఇండియా పేసర్, పంజాబ్ కింగ్స్ ఆటగాడు అర్ష్‌దీప్ సింగ్ తన ఆటతో ఎంత ఫేమస్ అయ్యాడో సోషల్ మీడియా ద్వారా అంతకంటే ఎక్కువ క్రేజ్ సంపాదించాడు. తీరిక సమయాల్లో తోటి ఆటగాళ్లతో రీల్స్, వ్లాగ్స్ చేస్తూ వాటిని సామాజిక మాధ్యమాల్లో అభిమానులతో పంచుకుంటుంటాడు. అతను చేసే రీల్స్‌కు నెటిజన్లలో మంచి ఆదరణ ఉంది. ఈ క్రమంలో ఇటీవల అతను చేసే చేసిన ఓ వ్లాగ్ వివాదానికి దారి తీసింది. పంజాబ్ కింగ్స్ జట్టు అహ్మదాబాద్ నుంచి హైదరాబాద్‌కు ప్రయాణిస్తున్న సమయంలో అర్ష్‌దీప్ చిత్రీకరించిన ఒక వ్లాగ్‌లో చాహల్ వేపింగ్ పరికరాన్ని వాడుతున్నట్లుగా రెండు చేతులు నోటి దగ్గర పెట్టుకున్నాడు. తర్వాత చేతులు దూరంగా తీసేటప్పుడు నోటికి సమీపంగా పొగ వచ్చింది. నిజానికి అతడు వేపింగ్ చేయలేదు. సరదాగా చేసిన పనిలో భాగంగా స్ప్రేను కొట్టడంతో అది పొగలా కనిపించింది. అతడు వేపింగ్ చేశాడా అన్నట్టుగా ఉన్న ఆ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ దిద్దుబాటు చర్యలకు దిగింది. టోర్నమెంట్ ముగిసేంత వరకు వ్లాగింగ్‌కు దూరంగా ఉండాలని అర్ష్‌దీప్‌ను బీసీసీఐ ఆదేశించినట్లు సమాచారం. దిల్లీ క్యాపిటల్స్ కూడా తమ ఆటగాళ్లు, సిబ్బంది సోషల్ మీడియా వాడకం విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. సామాజిక మాధ్యమాల్లో ఏం పోస్ట్ చేయాలి, వేటిని షేర్ చేయాలనే దానిపై సదరు ఫ్రాంచైజీ తమ ప్లేయర్లు, సహాయక సిబ్బందితోపాటు వారి కుటుంబ సభ్యులకు కూడా స్పష్టమైన సూచనలు ఇచ్చినట్లు సమాచారం. టీమ్ హోటళ్లు, జట్టు సభ్యులు కలిసి ఉన్నప్పుడు మధుర జ్ఞాపకాలుగా ఉంచుకోవడానికి ఫొటోలు, వీడియోలు తీసుకోవడానికి దిల్లీ క్యాపిటల్స్ అనుమతించింది. కానీ ఐపీఎల్ సీజన్ ముగిసిన తర్వాత సోషల్ మీడియాలో పంచుకునే షరతు పెట్టినట్లు వార్తలొస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్‌లో తీవ్రస్థాయిలో ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరుగుతుండటంపై బీసీసీఐ సీరియస్ అయింది. ఆటగాళ్లు, జట్లు భవిష్యత్తులోనూ, అలాగే తక్షణమే పాటించాల్సిన కఠిన నిబంధనలను రూపొందించింది. వాటిని తక్షణమే అమలులోకి తెచ్చింది. ఈ మేరకు అన్ని ఫ్రాంచైజీలకు అధికారికంగా సమాచారం అందించింది. ఈ నేపథ్యంలోనే ఫ్రాంచైజీలు తమ ప్లేయర్ల సోషల్ మీడియా వాడకంపై ఆంక్షలు విధిస్తున్నాయి.

టీమ్‌ఇండియా టీ20 కెప్టెన్‌గా

శ్రేయస్ అయ్యర్!

టీమ్‌ఇండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌పై వేటు పడే ఛాన్సుంది. పేలవ ఫామ్‌తో తంటాలు పడుతున్న సూర్యను సారథిగా తప్పించాలని సెలక్షన్ కమిటీ భావిస్తున్నట్లు సమాచారం. 'స్కై' ఫామ్ అందుకుంటాడని కొంతకాలంగా వేచిచూస్తున్నప్పటికీ అతని ఆటతీరులో పెద్దగా మార్పు రాకపోవడంపై ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2026లో సారథిగా, బ్యాటర్‌గా రాణిస్తున్న శ్రేయస్ అయ్యర్‌ను తిరిగి టీ20 జట్టులోకి తీసుకుని కెప్టెన్సీ పగ్గాలు అప్పగిస్తారని బీసీసీఐ వర్గాలు పేర్కొంటున్నాయి. జూన్ ఆఖర్లో రెండు టీ20ల సిరీస్ కోసం భారత జట్టు ఐర్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. జులై 1 నుంచి ఇంగ్లాండ్, భారత్ మధ్య ఐదు టీ20 సిరీస్‌లు జరగనున్నాయి. ఐపీఎల్ ముగిసిన తర్వాత సెలక్షన్ కమిటీ సమావేశం కానుంది. అప్పుడే శ్రేయస్ కెప్టెన్సీపై ప్రకటన వచ్చే ఛాన్స్ ఉంది. అంతేకాకుండా వన్డేలు, టీ20లు రెండింటికీ ఒకే కెప్టెన్ ఉండాలని బోర్డు ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. అయ్యర్‌కు రెండు ఫార్మాట్ల బాధ్యతలను అప్పగించే అవకాశం ఉంది. "కొత్త టీ20 జట్టును ప్రకటించినప్పుడు కొన్ని మార్పులు ఉండొచ్చు. టీ20లు, వన్డేలకు ఒకే ఆటగాడు కెప్టెన్‌గా ఉండే దిశగా మేము ఆలోచిస్తున్నాము. ప్రస్తుతం మా దృష్టి ఈ రెండు ఫార్మాట్లపైనా ఉంది. యువ ప్రతిభను వెలికితీయడంతో పాటు అనుభవజ్ఞులైన ఆటగాళ్లకు కూడా అవకాశాలు కల్పించాలని బీసీసీఐ భావిస్తోంది. గత కొన్నేళ్లుగా శ్రేయస్ అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నాడు. దురదృష్టవశాత్తూ అతను గాయాల బారినపడుతున్నాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో తన జట్టును అద్భుతంగా ముందుకు నడిపిపస్తున్నాడు. అతను వైట్‌బాల్ కెప్టెన్సీకి ప్రధాన పోటీదారు" అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి.

సూర్యకుమార్ నాయకత్వంలో 2026 టీ20 ప్రపంచ కప్‌ను టీమ్‌ఇండియా దక్కించుకున్న సంగతి తెలిసిందే. కెప్టెన్సీ రికార్డు బాగానే ఉన్నప్పటికీ ఆటగాడిగా విఫలమవుతుండటం అతనికి మైనస్‌గా మారింది. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్‌లో సూర్యకుమార్ ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడి 195 పరుగులే చేశాడు. మరోవైపు, పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా ఉన్న శ్రేయస్.. 9 ఇన్నింగ్స్‌ల్లో 333 పరుగులు చేశాడు. అతని సారథ్యంలో పంజాబ్ మొదటి ఏడు మ్యాచ్‌ల్లో ఆరు విజయాలు సాధించింది.

ఎయిరిండియాలో వేతనం లేని సెలవులు

న్యూఢిల్లీ : ఉద్యోగులకు తాత్కాలిక సెలవులు ఇవ్వడం, బోనస్ వాయిదా వేయడం సహా పలు వ్యయ నియంత్రణ చర్యలపై ఎయిరిండియా బోర్డు సమావేశంలో చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల విమాన ఇంధన ధర పెరగడం, విదేశీ మార్గాల్లో చుట్టూ తిరిగి ప్రయాణించాల్సి వస్తున్నందున సంస్థ పలు ఇబ్బందులను ఎదుర్కొంటుండం ఇందుకు నేపథ్యం. గత ఆర్థిక సంవత్సరంలో ఎయిరిండియా గ్రూప్‌నకు రూ.22,000 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని అంచనా. హరియాణాలోని కంపెనీ ప్రధాన కార్యాలయంలో గురువారం ఉదయం 11:30 గంటలకు బోర్డు సమావేశం మొదలైందని, మూడు గంటల పాటు అది కొనసాగిందని విశ్వసనీయ వర్గాల సమాచారం. చర్చలు ఏ అంశాలపై జరిగాయన్నది కంపెనీ బయటకు వెల్లడించలేదు. అయితే 2025-26 ఆర్థిక గణాంకాలు, వ్యయ నియంత్రణ చర్యలపై చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. వ్యయ నియంత్రణలో భాగంగా ఉద్యోగులను వేతనం లేని సెలవుల్లోకి పంపడంతో పాటు బోనస్ చెల్లింపు వాయిదా తదితరాలనూ పరిశీలించినట్లు తెలుస్తోంది. బోర్డుకు టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ నేతృత్వంలో ఈ సమావేశం జరిగింది. కొత్త సీఈఓ ఎంపిక అంశం కూడా చర్చకొచ్చినట్లు సమాచారం. ప్రస్తుత సీఈఓ, ఎండీ క్యాంప్‌బెల్ విల్సన్ ఈ ఏడాదిలోనే నిష్క్రమిస్తున్న విషయం తెలిసిందే. ఈ సమావేశ వివరాలను క్యాంప్‌బెల్ విల్సన్ శుక్రవారం వెల్లడించే అవకాశం ఉంది.



పుతిన్ హత్యకు కుట్ర..

భద్రత మరింత బలోపేతం

రష్యా : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన భద్రతా వలయం ఉంటుంది. దానిని దాటుకొని ఆయనపై హత్యాయత్నం జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో కొన్ని నెలల క్రితం నోవ్‌గోరోడ్ ప్రాంతంలోని ప్రైవేటు నివాసం వద్ద పుతిన్‌పై ఉక్రెయిన్ హత్యాయత్నానికి పాల్పడినట్లు మాస్కో అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఆయనను హతమార్చడానికి కుట్ర పన్నుతున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. అయితే భద్రతా కారణాల దృష్ట్యా ఈ విషయాన్ని బయటకు వెల్లడించలేదని తెలిపాయి. ఈ క్రమంలోనే రష్యా ఫెడరల్ ప్రొటెక్టివ్ సర్వీస్ పుతిన్ భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలుస్తోంది. ఇందులోభాగంగా ఆయన బహిరంగ పర్యటనలను గణనీయంగా తగ్గించుకున్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి యుద్ధ ప్రయత్నాలను పర్యవేక్షిస్తూ పుతిన్ ఎక్కువ కాలం భూగర్భ బంకర్లలోనే ఉంటున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. ఆయన ఉంటున్న ప్రదేశంలో మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న పరికరాలపై నిషేధం విధించినట్లు తెలిపాయి. ఉక్రెయిన్ డ్రోన్ల ముప్పు ఎదుర్కోవడానికి ఎఫ్ఎస్ఓ ఏజెంట్లు భద్రతా తనిఖీలను విస్తరించారని, మాస్కో నది వెంబడి బలగాలను మోహరించారని పేర్కొన్నాయి. దేశంలోని పలువురు ఉన్నతాధికారుల రక్షణను కూడా పెంచినట్లు సమాచారం. కాగా రష్యా అధ్యక్షుడిని నేరుగా లక్ష్యంగా చేసుకొన్నట్లు వస్తున్న వార్తలను అమెరికా, ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్‌లు తోసిపుచ్చాయి. గతంలోనూ పుతిన్‌పై పలుమార్లు హత్యాయత్నాలు జరిగాయి.

పర్షియన్ గల్ఫ్‌లో చిక్కుకొన్న 1,500 నౌకలు

వాషింగ్టన్ : ఇరాన్, అమెరికా – ఇజ్రాయెల్ సైనిక ఘర్షణ వల్ల పెద్ద సంఖ్యలో వాణిజ్య నౌకలు, ఆయిల్ ట్యాంకర్లు గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయాయి. వీటిలో చాలావరకు నౌకలు, ట్యాంకర్లు పర్షియన్ గల్ఫ్‌లోనే ఉన్నాయి. దాదాపు 1,500 నౌకలు ఆగిపోయినట్లు యూఎన్ ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్ చీఫ్ వెల్లడించారు. వాటిలో 20,000 మంది నావికులు ఉన్నట్లు తెలిపారు. రెండు నెలలకు పైగా వారు అందులోనే చిక్కుకుపోయారన్నారు. పర్షియన్ గల్ఫ్, గల్ఫ్ ఆఫ్ ఒమన్ ప్రాంతాల్లో ఇప్పటివరకు 30 నౌకలపై దాడులు జరగ్గా.. 10 మంది సెయిలర్లు మరణించినట్లు పేర్కొన్నారు. మరిన్ని ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే కొంతకాలం పాటు గల్ఫ్ దేశాలకు నౌకలను పంపకుండా ఉండాలని ఐఎంవో అధిపతి ప్రపంచ దేశాలకు సూచించారు. కాగా హర్మూజ్‌లో చిక్కుకుపోయిన నౌకలను సురక్షితంగా తరలించేందుకు చేపట్టిన నావికాదళ ఆపరేషన్‌ను అమెరికా తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమ గగనతలాన్ని ఉపయోగించుకునేందుకు సౌదీఅరేబియా ప్రభుత్వం నిరాకరించడంతోనే అగ్రరాజ్యం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

బద్దలైన అగ్నిపర్వతం..

పలువురి మృతి

ఇండోనేసియా : ఇండోనేసియాలోని మలుకులో ఉన్న మౌంట్ దుకోనో అగ్నిపర్వతం శుక్రవారం బద్దలైంది. ఈ ఘటనలో 20 మంది పర్వతారోహకులు గల్లంతైనట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. వారిలో ముగ్గురు మృతి చెందినట్లు పేర్కొన్నారు. అగ్నిపర్వతం విస్ఫోటనం చెందిన సమయంలో పలువురు విదేశీయులతో సహా 20 మంది పర్వతారోహకులు పర్వతంపై ఉన్నారన్నారు. వారిలో ఏడుగురిని సురక్షితంగా కిందకు తీసుకువచ్చినట్లు వెల్లడించారు. ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. విస్ఫోటనం కొనసాగుతున్నందున.. మృతదేహాలను పర్వతం నుంచి ఇంకా వెలికితీయలేదన్నారు. అగ్నిపర్వతం నుంచి దాదాపు 18 కి.మీ. ఎత్తుకు మందపాటి బూడిద ఎగసిపడి సమీప గ్రామాలను కప్పివేసిందని వోల్కనాలజీ అండ్ జియోలాజికల్ హజార్డ్ మిటిగేషన్ అధికారులు పేర్కొన్నారు. దీంతో సమీప గ్రామాలను ఖాళీ చేయించి, అక్కడి నివాసితులను ఇతర ప్రాంతాలకు తరలించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మౌంట్ దుకోనో అగ్నిపర్వతం మార్చి 29 నుంచి క్రియాశీలకంగా ఉండడంతో ఎప్పుడైనా బద్దలయ్యే అవకాశం ఉందని ఇప్పటికే తాము హెచ్చరికలు జారీ చేసినట్లు జాతీయ విపత్తు నివారణ సంస్థ వెల్లడించింది. దీనిపై లెవెల్ 2 హెచ్చరికలు జారీ చేసినప్పటికీ.. వాటిని లెక్క చేయకుండా కొందరు పర్వతారోహకులు పర్వతం పైకి వెళ్లినట్లు బీఎన్‌పీబీ తెలిపింది.

గవర్నెన్స్‌లో స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ ముఖ్యం

- ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకోవడం సరికాదు
- సిఎస్ నుంచి మండలస్థాయి వరకు ఫైళ్ల క్లీయరెన్స్ వేగం పెంచాలి
- ఆన్‌లైన్ ఫైలింగ్ అన్నది పూర్తిగా అందుబాటులోకి రావాలి
- మాన్యువల్ ఫైలింగ్ విధానం తుడిచిపెట్టుకు పోవాలి
- టెక్నాలజీతో పోటీపడి ముందుకు సాగాలి
- రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు కీలక సూచనలు

అమరావతి, మే 8 : స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌లో ఫైళ్ల క్లియరెన్స్ అనేది అతి ముఖ్యమైన అంశమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎస్, సెక్రటరీలు, హెచ్‌వోడీలు మొదలుకొని.. మండల స్థాయి వరకు ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెంచాలని ఆదేశించారు. రు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందిస్తూ.. ఆన్‌లైన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తెస్తే ప్రజల సమయం వృథా కాదని తెలిపారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ జరిగితే పాలన సులభతరం అవుతుందని సూచించారు. వాట్సాప్ గవర్నెన్సు మనమిత్ర ద్వారా పౌరసేవలపై ప్రజలకు శిక్షణ ఇస్తున్నామని సీఎం తెలిపారు. మాన్యువల్ ఫైళ్లనేవి దాదాపు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రెండో రోజు కలెక్టర్ల సదస్సులో ఫైళ్లక్లియరెన్స్, అవేర్, డేటా లేక్ అంశాలపై సీఎం సమీక్షించారు. ఫైళ్లను త్వరగా క్లియర్ చేస్తే ప్రభుత్వ సేవలు మరింత త్వరగా అందుతాయని సీఎం అన్నారు. పాలనకు టెక్నాలజీ అనుసంధానించడంతోపాటు... హ్యూమన్ టచ్ కూడా ముఖ్యమని వ్యాఖ్యానించారు. 24 గంటల్లోపు ఈ-ఫైల్స్ డిస్పోజ్ చేసేలా మంత్రులు, అధికారులు శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో అందరి పనితీరును ఎప్పటికప్పుడు నమోదు చేస్తూనే ఉన్నామని వెల్లడించారు. జిల్లాల్లో ఇ-ఆఫీస్ ద్వారా లేని ఫైల్స్ ఎన్ని ఉన్నాయో గుర్తించాలని సూచించారు. జిల్లా స్థాయిలో హెచ్ఓడీలు తప్పనిసరిగా ఈ-ఫైల్స్ మాత్రమే జనరేట్ చేయాలని ఆదేశించారు. ప్రజలకు సేవలందించే విషయంలో, మరింత మెరుగైన పాలనకు కలెక్టర్లు వినూత్నంగా ఆలోచించాలన్నారు. క్లియరెన్స్ రోజుల వ్యవధి నుంచి గంటల వ్యవధిలోకి రావడంపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. క్లియరెన్స్‌లో వేగంగా ఉన్న మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలు, సెక్రటరీలను సీఎం అభినందించారు. పెద్దమొత్తంలో ఫైళ్ల వచ్చినా సరాసరి 10 గంటల వ్యవధిలో డిస్పోజ్ చేసిన సీఎస్ సాయి ప్రసాద్‌కు సీఎం అభినందనలు తెలిపారు. అవేర్ సహా వాట్సాప్ గవర్నెన్సు వినియోగంపై కలెక్టర్లకు సీఎం సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రొసీజర్స్ సులభతరం కావాలన్నారు. కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉంటే ఎంత టైమ్ వృథా అవుతుందో ఆలోచించాలని అన్నారు. ఇప్పటికే 29 లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చామని.. 90 శాతం ప్రభుత్వ సేవలు వాట్సాప్‌లో అందుబాటులో ఉన్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. డిసెంబర్ నాటికి అన్ని సేవలను వాట్సాప్‌లో అందించేలా చూడాలని ఆదేశించారు. మాన్యువల్ టచ్ పాయింట్ల వద్దకు వచ్చే ప్రజలకు వాట్సాప్ వినియోగాన్ని వివరించాలన్నారు. స్మార్ట్ ఫోన్లు లేని కుటుంబాలు 34 శాతంగా ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ సేవల ద్వారా అవినీతితో పాటు దుర్వినియోగం కూడా తగ్గుతుందని చెప్పుకొచ్చారు. అవేర్ 2.0 నుంచి వచ్చే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. పిడుగుల హెచ్చరికలను జారీ చేయటంలో ఇంకా పర్ఫెక్షన్ రావాలన్నారు. తుఫాన్ల హెచ్చరికల సమయంలో నేరుగా మొబైళ్లకే మెసేజ్‌లు పంపించాలని తెలిపారు. తుఫాన్ల హెచ్చరికలను స్వర్ణ గ్రామ, వార్డుల ద్వారా కూడా పంపించాలని అన్నారు. సీవీడ్ సాగుపై తీరప్రాంత జిల్లాల కలెక్టర్లు దృష్టి సారించాలని సూచించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అక్రమ కట్టడాలపై దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీలు, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు చేశారు. అవేర్ సహా వాట్సాప్ గవర్నెన్సు వినియోగంపై కలెక్టర్లకు సీఎం సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రొసీజర్స్ సులభతరం కావాలన్నారు. ఆన్‌లైన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తెస్తే ప్రజల సమయం వృథా కాదని తెలిపారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ జరిగితే పాలన సులభతరం అవుతుందని సూచించారు. మాన్యువల్ టచ్ పాయింట్ల వద్దకు వచ్చే ప్రజలకు వాట్సాప్ వినియోగాన్ని వివరించాలన్నారు. స్మార్ట్ ఫోన్లు లేని కుటుంబాలు 34 శాతంగా ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ సేవల ద్వారా అవినీతితో పాటు దుర్వినియోగం కూడా తగ్గుతుందని చెప్పుకొచ్చారు. అవేర్ 2.0 నుంచి వచ్చే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అక్రమ కట్టడాలపై దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీలు, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు చేశారు.

కొవిడ్ కంటే భిన్నంగా

హంటా వైరస్ : డబ్ల్యూహెచ్‌ఓ

న్యూఢిల్లీ : క్రూజ్ నౌక ఎంవీ హోండియస్‌లో 'హంటా వైరస్' వల్ల మరణాలు చోటుచేసుకోవడం ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు రేకెత్తిస్తోంది. దీంతో ఇది కొవిడ్‌లా వ్యాపిస్తోందా.. మళ్లీ లాక్‌డౌన్ పరిస్థితులు వస్తాయా అని ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిపై క్లారిటీ ఇచ్చింది. ఇది కొవిడ్ కాదని, ఇన్‌ఫ్లుయెంజా కూడా కాదని డబ్ల్యూహెచ్‌ఓ డైరెక్టర్ మరియా వాన్ కర్ఖోవ్ స్పష్టం చేశారు. ఇది చాలా భిన్నంగా వ్యాపిస్తుందన్నారు. ప్రస్తుతం ఆ నౌకలో వైరస్ లక్షణాలున్న ప్రయాణికులు గానీ, సిబ్బంది గానీ ఎవరూ లేరని మరియా పేర్కొన్నారు. ఆండిస్ వైరస్ ప్రధానంగా సన్నిహిత సంబంధాలు ఉన్నవారికి మాత్రమే వ్యాపించిందన్నారు. ఇది కరోనా వైరస్ కాదని.. చాలాకాలంగా ఉన్న ఓ విభిన్నమైన వైరస్ అని ఆమె తెలిపారు. ఒక నౌకలో పరిమిత ప్రదేశంలోనే దీన్ని గుర్తించామన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. 2018-2019 సమయంలో అర్జెంటీనాలో కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైందని సంస్థలోని మరో డైరెక్టర్ అబ్దీ రెహమాన్ మహమ్మద్ పేర్కొన్నారు. వైరస్ లక్షణాలున్న ఒక వ్యక్తి సామూహిక కార్యక్రమంలో పాల్గొనడంతో.. అక్కడ అది వ్యాపించిందన్నారు. ఇక, ఇది తీవ్రమైన ఘటనే అయినప్పటికీ.. ప్రజారోగ్యంపై దీని ప్రభావం తక్కువగానే ఉందని డబ్ల్యూహెచ్‌ఓ చీఫ్ టెడ్రోస్ అథనమ్ గెబ్రెయేసస్ పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎనిమిది కేసులు వెలుగులోకి రాగా, వారిలో ముగ్గురు మరణించినట్లు తెలిపారు. దీనికి సంబంధించి కొత్త కేసులు నమోదయ్యే అవకాశం కూడా ఉందని ఆయన హెచ్చరించారు. నమూనాలు తీసుకోకపోవడం, లక్షణాలు ఇతర ఇన్‌ఫెక్షన్‌లను పోలి ఉండటంతో.. మొదటి మరణం హంటా వైరస్ కారణంగా జరిగిందని గుర్తించలేదన్నారు.

మాస్కులు లేకుండా.. కలిసి భోజం చేసి..

ఎంవీ హోండియస్ క్రూయిజ్ నౌకలో తుర్కియేకు చెందిన ఒక ట్రావెల్ వ్లాగర్ రూహీ సెనెట్ ప్రయాణించారు. హంటా వైరస్ వ్యాప్తికి సంబంధించిన పలు విషయాలను ఆయన తన వ్లాగ్‌లో పంచుకున్నారు. ఏప్రిల్ 12న నౌకలో ప్రయాణిస్తున్న వారిలో ఒకరు మరణించారని కెప్టెన్ వెల్లడించినట్లు తెలిపారు. అయితే, అది సహజమరణంగా అందరూ భావించారన్నారు. ఈ క్రమంలో మిగిలిన ప్రయాణికులు ఎవరూ మాస్కులు ధరించకుండా, క్వారంటైన్ పాటించకుండా కలిసి భోజనం చేయడం, సామూహిక కార్యక్రమాలకు హాజరవడం చేశారన్నారు. దీంతో వైరస్ వ్యాపించిందన్నారు. పరిస్థితి చేయి దాటిపోతుండటంతో తాను క్వారంటైన్‌లోకి వెళ్లిపోయానని, తన క్యాబిన్‌లో ఒంటరిగా భోజనం చేస్తూ ఉండిపోయానని వెల్లడించారు. కాగా.. ఏప్రిల్ 24న తాను క్రూజ్ నౌక నుంచి దిగిపోయినట్లు పేర్కొన్నారు.

భారత్‌కు తక్షణ ముప్పు లేదు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ డైరెక్టర్ నవీన్ కుమార్

న్యూఢిల్లీ : క్రూజ్ నౌక ఎంవీ హిండియస్‌లో హంటా వైరస్ వ్యాప్తి కలవరపాటుకు గురిచేస్తోంది. ముఖ్యంగా నౌకా సిబ్బందిలో ఇద్దరు భారతీయులు ఉండటం, వారికి ఈ వైరస్ సోకినట్లు వార్తలు రావడం మరింత ఆందోళనకు కారణమవుతోంది. ఈ పరిణామాలపై నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ డైరెక్టర్ నవీన్ కుమార్ స్పందించారు. ఈ వైరస్ కేసులు అక్కడక్కడ కనిపిస్తున్నాయని, వైరస్‌తో భారత్‌కు తక్షణ ముప్పు ఏమీ లేదన్నారు. ప్రస్తుతానికి సామూహిక వ్యాప్తికి సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవన్నారు. "ఈ వైరస్ మానవుల నుంచి మానవులకు సంక్రమించడం చాలా అరుదు. ఆసియా, ఐరోపా దేశాల్లో వెలుగు చూసే ఈ వైరస్ మానవుల మధ్య సోకదు. ఆండెస్ వైరస్ వంటి కొన్ని దక్షిణ అమెరికా జాతుల్లో మాత్రమే ఇలా వ్యాప్తిచెందినట్లు రికార్డులున్నాయి" అని ఎన్ఐవీ డైరెక్టర్ వెల్లడించారు.



ఆ ప్రాంతాలకు వెళ్లొద్దు..

ఇది కొవిడ్, ఇన్‌ఫ్లుయెంజా వైరస్ కాదని నవీన్ కుమార్ స్పష్టం చేశారు. తొలుత ఫ్లూ మాదిరి లక్షణాలు కనిపిస్తాయని, వైరస్ సోకిన ఒకటి నుంచి ఐదు వారాల్లో లక్షణాలు బయటపడతాయన్నారు. దేశంలో ఇటువంటి అనుమానిత వైరస్ కేసులను గుర్తించడానికి అవసరమైన ల్యాబ్‌లు ఉన్నాయన్నారు. నౌకలు, గిడ్డంగులు, స్టోరేజీ కేంద్రాలు, గాలి ప్రసరణ సరిగాలేని ప్రదేశాల్లో పనిచేసే వ్యక్తులు పరిశుభ్రత పాటించాలని, ఎలుకలు ఉన్న ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని ఎన్ఐవీ డైరెక్టర్ సూచించారు. ఇది తీవ్ర పరిణామమే అయినప్పటికీ.. దీని వల్ల ప్రజారోగ్య ముప్పు తక్కువగానే ఉన్నట్లు అంచనా వేస్తున్నామని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనోమ్ ఘెబ్రెయేసస్ పేర్కొన్నారు. అయితే, వైరస్ పొదిగే కాలాన్ని దృష్టిలో ఉంచుకొని.. మరిన్ని కేసులు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధి మరియా వాన్ మాట్లాడుతూ.. ఈ వైరస్ భిన్నంగా వ్యాప్తి చెందుతోందని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.

ఆ 40 ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి

హర్మూజ్‌పై ఇరాన్ నిబంధనలు

ఇరాన్ : హర్మూజ్ జలసంధిలో ఇరాన్ తన సొంత నిబంధనలను అమల్లోకి తీసుకువచ్చింది. ఈ మొత్తం వ్యవహారాలను చూసేందుకు పర్షియన్ గల్ఫ్ స్ట్రేట్ అథారిటీని ఏర్పాటుచేసింది. ఇక్కడినుంచి పయనించే నౌకలు కచ్చితంగా 40 ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సిందేనని ఇరాన్ డిమాండ్ చేస్తోందని అంతర్జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. సరకు వివరాలు, యాజమాన్యం, సిబ్బంది జాతీయత వంటి ప్రశ్నలు అడుగుతోంది. ఈ కొత్త నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే.. డ్రోన్, క్షిపణి దాడుల్ని ఎదుర్కోవాల్సి వస్తుందని, ఆ నౌకలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించింది. ఫిబ్రవరి 28న ఘర్షణలు ప్రారంభమైన తర్వాత నుంచి హర్మూజ్‌కు కొత్త నిబంధనలు తీసుకొస్తామని ఇరాన్ హెచ్చరిస్తోంది. అన్నట్టుగానే పీజీఎస్ఏ ఏర్పాటుచేయడాన్ని టెహ్రాన్ తీసుకున్న ప్రధాన చర్య అని విశ్లేషణలు వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటివరకు అంతర్జాతీయ రవాణామార్గ నియమాల ఆధారంగా హర్మూజ్ జలసంధిలో రాకపోకలు నడిచేవి. ఇరాన్ నిబంధనల ప్రకారం.. నౌకలకు సంబంధించిన గుర్తింపు నంబర్లు, వాటి మునుపటి పేర్లు వంటి వివరాలను పీజీఎస్ఏకు మెయిల్ చేయాల్సిఉంది. ఈ పర్యవేక్షణతో పాటు భారీగా టోల్ ఫీజ్‌ను విధించడం ప్రారంభించిందని కొన్ని నివేదికలు పేర్కొంటున్నాయి. నౌకల సురక్షిత ప్రయాణానికి రూ.18 కోట్ల వరకు వసూలుచేస్తున్నట్లు తెలుస్తోంది. హర్మూజ్‌లో ఉద్రిక్తత్తలు అంతర్జాతీయ ఇంధన సంక్షోభానికి దారితీస్తున్నాయి. ఈ యుద్ధం ప్రారంభం కావడానికి ముందు జలసంధి మీదుగా రోజుకు 120 నౌకలు వెళ్లేవి. మే నెలలో ఆ సంఖ్య 40కి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది.

ఢిల్లీ, హరియాణాల్లో భారీ ఉగ్ర దాడులకు కుట్ర

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీ, హరియాణాల్లో భారీ ఉగ్రదాడులకు పాల్పడేందుకు పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ కుట్ర పన్నింది. తన లక్ష్యాల జాబితాలో ఢిల్లీ-సోనిపట్ హైవేపై పాపులర్ దాబా, హరియాణాలోని మిలిటరీ క్యాంప్, ఢిల్లీలోని ఓ ప్రముఖ ఆలయం ఉన్నట్లు తెలిసింది. షహజాద్ భట్ మాడ్యూల్‌తో సంబంధం ఉన్న ఆపరేటివ్‌ల ద్వారా ఈ దాడులు జరిపేందుకు ప్లాన్ చేసింది. ఇప్పటికే ఈ గ్యాంగ్‌లో 9 మంది అరెస్టయ్యారు. ఢిల్లీ పోలీసు విభాగంలోని స్పెషల్ సెల్ అధికారులు వీరిని విచారించగా.. ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుల్లో ఒకరు ఢిల్లీలోని ఒక ప్రముఖ ఆలయం వద్ద రెక్కీ నిర్వహించారని, అక్కడి ఫొటోలను సోషల్ మీడియా వేదికల ద్వారా పాక్‌కు చెందిన హ్యాండ్లర్లకు పంపినట్లు గుర్తించారు. ఆలయం వద్ద మోహరించిన సిబ్బంది లక్ష్యంగా కాల్పులు జరిపి, భయాందోళనలు సృష్టించాలని ప్రణాళిక రచించినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి.

కలర్ ఫుల్ న్యూ ఇయర్ స్పెషల్

టాలీవుడ్ తో పాటు బాలీవుడ్ లో కూడా ఎన్నో సినిమాలు చేసి స్టార్ హీరోయిన్ గా వెలుగు వెలిగిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్ టాలీవుడ్ తో పాటు బాలీవుడ్ లో కూడా ఎన్నో సినిమాలు చేసి స్టార్ హీరోయిన్ గా వెలుగు వెలిగిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. చాలా తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారి స్టార్ హీరోలకు జోడీగా నటించిన ముద్దుగుమ్మ రకుల్. ఈ అమ్మడు తెలుగు లో చేసిన సినిమాలు ఎన్నో బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలను సాధించాయి. ప్రస్తుతం ఈ అమ్మడు పెద్దగా సినిమాలు చేయకున్నా కూడా సోషల్ మీడియాలో సందడి చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు సోషల్ మీడియాలో సందడి చేసింది. ఈసారి న్యూ ఇయర్ వేడుకను తన సన్నిహితులు మరియు మిత్రులతో జరుపుకున్న రకుల్ ఆ ఫోటోను షేర్ చేసింది. రకుల్ షేర్ చేసిన ఫోటోల్లో ఆమె ప్రియుడు జాకీ భగ్నాని తో పాటు ఇంకా చాలా మంది టాలీవుడ్ మరియు బాలీవుడ్ సెలబ్రెటీలు ఉన్నారు. రకుల్ కు అత్యంత ఆప్త మిత్రురాలిగా పేరు దక్కించుకున్న మంచు లక్ష్మి మరియు సీరత్ కపూర్ ఇంకా ప్రగ్యా జైస్వాల్ లు కూడా ఈ పార్టీలో పాల్గొన్నారు. రకుల్ న్యూ ఇయర్ పార్టీ పిక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మీరు ఒక లుక్కేయండి.

ఆల్‌టైమ్ ఇండస్ట్రీ రికార్డ్..

'సలార్' సినిమా ఎవ్వరూ ఊహించని విధంగా బాక్సాఫీసు వద్ద బిగ్ జంప్ చేసింది. 11వ రోజు గల్లాపెట్టిని గల్లుగల్లుమనిపించింది. దీంతో ప్రభాస్ సినిమా 11వ రోజు ఆల్ టైమ్ రికార్డ్ నెలకొల్పింది. ప్రపంచ వ్యాప్తంగా 'సలార్' షేర్ కూడా రూ.300 కోట్లు దాటింది.

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన 'సలార్' మూవీ 11వ రోజు ఆల్‌టైమ్ ఇండస్ట్రీ రికార్డు నెలకొల్పింది. 'బాహుబలి 2', సినిమాలకు వెనక్కి నెట్టి ఎవ్వరూ ఊహించని విధంగా తెలుగు రాష్ట్రాల్లో బాక్సాఫీసు వద్ద అదరగొట్టింది. ఏపీ, తెలంగాణలో 11వ రోజు 'సలార్' రూ.8.28 కోట్ల మేర షేర్ వసూలు చేసి వహ్వా అనిపించింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో 'సలార్' మొత్తం 11 రోజుల షేర్ రూ.145 కోట్లు దాటిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా అయితే 11 రోజుల్లో 'సలార్' మూవీ రూ.312 కోట్లకు పైగా షేర్ రాబట్టిందని సమాచారం. మొత్తం మీద బాక్సాఫీసు వద్ద వెనకబడిందనుకున్న 'సలార్' ఒక్కసారిగా పుంజుకుంది. అయితే, ఈ ఊపు అలాగే కొనసాగడం కష్టమే. నిజానికి తెలుగు రాష్ట్రాల్లో 'సలార్' కలెక్షన్ ఆరో రోజు నుంచి తగ్గుకుంటూ వచ్చింది. ఆరో రోజు ఈ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో రూ.4.35 కోట్ల షేర్ వసూలు చేసింది. 7వ రోజు అయితే రూ.2.22 కోట్ల మేర షేర్ వచ్చింది. 8వ రోజు రూ.1.71 కోట్ల మేర షేర్ వసూలైంది. అయితే, 9వ రోజు అంటే శనివారం నుంచి మళ్లీ పుంజుకుంది. ఇక 11వ రోజు సోమవారం కొత్త సంవత్సరం ప్రారంభంకావడంతో ప్రేక్షకులు 'సలార్' థియేటర్లకు క్యూ కట్టారు. దీంతో ఒక్కసారిగా కలెక్షన్స్ భారీ స్థాయిలో పెరిగాయి. ఏపీ, తెలంగాణలో 'సలార్' రోజువారీ కలెక్షన్స్ (షేర్) అంచనా ఇలా.. తొలిరోజు: రూ. 50.29 కోట్లు, 2వ రోజు: రూ. 21.23 కోట్లు, 3వ రోజు: రూ. 22.40 కోట్లు, 4వ రోజు: 18.05 కోట్లు, 5వ రోజు: రూ.10 కోట్లు, 6వ రోజు: రూ.4.35 కోట్లు, 7వ రోజు: రూ.2.22 కోట్లు, 8వ రోజు: రూ.1.71 కోట్లు, 9వ రోజు: రూ. 2.60 కోట్లు, 10వ రోజు: 2.77 కోట్లు, 11వ రోజు: రూ.8.28 కోట్లు, మొత్తం: రూ.145.09 కోట్లు, ప్రపంచ వ్యాప్తంగా అయితే 'సలార్' 11 రోజుల షేర్ కలెక్షన్ రూ.312.24 కోట్లుగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా గ్రాస్ రూ.578 కోట్లు దాటినట్టు సమాచారం.

ట్రైలర్ డేట్ ఫిక్స్..

సూపర్ స్టార్ మహేశ్ బాబు 'గుంటూరు కారం' సినిమా సంక్రాంతికి విడుదల అవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ డేట్ ఫిక్స్ అయింది. 'గుంటూరు కారం' సినిమాపై భారీ అంచనాలే ఉన్నాయి. ఈ సినిమాతో మహేశ్ పలు బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టే అవకాశం ఉందని చాలా రోజులుగా సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. కల్ట్ క్లాసిక్స్ అతడు, ఖలేజా తర్వాత మహేష్- త్రివిక్రమ్ కలిసి చేస్తున్న మూడో సినిమా ఇది. ఇక ఇందులో శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటించారు. ఇక తాజాగా ఈ సినిమా ట్రైలర్ డేట్‌ను అనౌన్స్ చేశారు.

అభిమానులతో ఇటీవల ట్విట్టర్ ఇంటరాక్షన్‌లో ప్రొడ్యూసర్ నాగ వంశీ ట్రైలర్ రిలీజ్ డేట్ గురించి చెప్పారు. జనవరి 6న ట్రైలర్ వస్తుందన్నారు. అలాన్ థమన్ ఇప్పటికే ఫస్టాఫ్ రీ-రికార్డింగ్‌ను పూర్తి చేశాడని.. అవుట్‌పుట్ అద్భుతంగా ఉందంటూ వంశీ చెప్పారు. జనవరి 7 నుంచి థియేటర్ల లిస్టింగ్ మొదలవుతుందని.. విడుదల గురించి పెద్దగా ఆందోళన చెందవద్దని ఫ్యాన్స్‌కి ధైర్యం చెప్పారు. ఆఖరి 45 నిమిషాలు.... "ఇక సినిమా చివరి 45 నిమిషాలు ఫైట్ సీక్వెన్స్‌లు, భావోద్వేగాలు, కుర్చీ మడతపెట్టి పాటలతో అద్భుతంగా ఉంటుంది. గుంటూరు కారంతో భారీ హిట్ సాధిస్తున్నాం. థియేటర్ల సంగతి నేను చూసుకుంటాను. సినిమాను నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లడం అభిమానుల బాధ్యత" అంటూ మరోసారి వంశీ అన్నారు.

ఇక ఈ మాటలకి మహేశ్ ఫ్యాన్స్ ఉత్సాహం రెట్టింపు అయిపోయింది. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటిస్తున్నారు. ఎస్ఎస్ థమన్ సంగీతం అందించాడు. ఈ చిత్రంలో జగపతి బాబు, ప్రకాష్ రాజ్, రమ్యకృష్ణ, రాహుల్ రవీంద్రన్, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కుర్చీ వివాదం... ఇక ఈ చిత్రం నుంచి ఇటీవల రిలీజైన కుర్చీ మడతపెట్టి సాంగ్‌పై సోషల్ మీడియాలో గట్టిగానే ట్రోలింగ్ జరుగుతుంది. మహేశ్ బాబు లాంటి స్టార్, త్రివిక్రమ్ లాంటి డైరెక్టర్ తమ సినిమాలో ఇలాంటి బూతును ఎంకరేజ్ చేసి సాంగ్ లిరిక్స్‌లో పెడతారా అంటూ కొంతమంది నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. కానీ మహేశ్ ఫ్యాన్స్ మాత్రం అది ట్రెండింగ్‌లో ఉంది వాడితే తప్పేంటి అంటూ డిఫెండ్ చేస్తున్నారు. కానీ ఎవరు ఏమనుకున్నా మాత్రం తన మాటను పాటగా మార్చిన థమన్‌కి కుర్చీ తాత పెద్ద థ్యాంక్స్ చెప్పాడు. అలానే తనకి ఆర్థికంగా కూడా సహాయం చేశారంటూ ఇంటర్వ్యూల మీద ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు. కుదిరితే మహేశ్ పక్కన రెండు స్టెప్పులు వేసే అవకాశం కూడా కల్పించాలంటూ కోరుతున్నాడు. మొత్తానికి గుంటూరు కారం జనవరి 12న థియేటర్లలో రాబోతుంది.

మణిశర్మ ఆవేదన

ఇప్పటికీ చాలా మంది మణిశర్మ బాణీలు కట్టిన పాటలను వింటూ ఉంటారు. చెప్పాలంటే.. 1998 నుంచి 2011 వరకు టాలీవుడ్ లో మెలోడీ బ్రహ్మ యుగం నడిచిందనే చెప్పొచ్చు. ఈ పేరు వినగానే ఆయన మ్యూజిక్ అందించిన సూపర్ హిట్ పాటలు గుర్తొస్తాయి. స్టార్ హీరోలు బాలకృష్ణ, వెంకటేశ్, మహేశ్ బాబు, పవన్ కల్యాణ్.. అలా ప్రతీ హీరో కెరీర్ లో మణిశర్మ ఇచ్చిన ఆల్బమ్ కచ్చితంగా ఉంటుంది. ఇక మెగాస్టార్ కెరీర్ లో అయితే చెప్పనక్కర్లేదు.. లైఫ్ టైమ్ గుర్తుండిపోయేలా అనేక ఆల్బమ్స్, ఎలివేషన్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్లు ఇచ్చారు. ఇప్పటికీ చాలా మంది మణిశర్మ బాణీలు కట్టిన పాటలను వింటూ ఉంటారు. చెప్పాలంటే.. 1998 నుంచి 2011 వరకు టాలీవుడ్ లో మెలోడీ బ్రహ్మ యుగం నడిచిందనే చెప్పొచ్చు. ఆ సమయంలో ఎన్నో వందల అద్భుతమైన పాటలతోపాటు మర్చిపోలేని బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ను మణిశర్మ ప్రేక్షకులకు అందించారు. కానీ అలాంటి మణిశర్మ ఇప్పుడు ఛాన్సులు కోసం బాధపడుతున్నట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా మణిశర్మ అడపాదడపా సినిమాలను మాత్రమే చేస్తున్నారు. ఇండస్ట్రీలోని కొత్త మ్యూజిక్ డైరెక్టర్లు పెరగడం, వేరే ఇండస్ట్రీ నుంచి సంగీత దర్శకులను తెచ్చుకోవడం వల్ల ఆయనకు అవకాశాలు బాగా తగ్గాయి. 2023లో మణిశర్మ నుంచి ఒకే ఒక్క సినిమా వచ్చింది. 2022లో అది కూడా లేదు. ఇప్పుడు మణిశర్మ చేతిలో కేవలం రెండు సినిమాలే ఉన్నాయి. తాజాగా మణిశర్మ ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తనకు ఎక్కువ అవకాశాలు రాకపోవడంపై స్పందించారు. "మహేశ్ బాబు నా తమ్ముడు. అతడు నన్ను చాలా నమ్మాడు. మా చివరి సినిమా వరకు ఆ నమ్మకాన్ని అలాగే నిలబెట్టుకున్నాను. కానీ ఏమి జరిగిందో నాకు తెలియదు. మా చివరి చిత్రం తర్వాత అతడు నన్ను ఎప్పుడూ పిలవలేదు. పవన్‌కల్యాణ్ ఖుషిలోని చెలియా సాంగ్ను కంపోజ్ చేశాను. గుడుంబా శంకర్‌లో అన్ని పాటలను కూడా నేనే కంపోజ్ చేశాను. ఆ పాటలను కంపోజ్ చేస్తున్నప్పుడు మేమిద్దరం డ్యాన్స్ చేశాం, పాడాం, చాలా ఎంజాయ్ చేశాం. కానీ అతడు కూడా నాకు ఛాన్స్ ఇవ్వట్లేదు" అని మణిశర్మ చెప్పారు. నేను హార్ట్ అయ్యేది ఒకటే. మహేశ్, పవన్ లాంటి స్టార్ హీరోలు అందరికీ ఒక ఛాన్స్ ఇవ్వాలి. తమన్ కు ఒకటి, దేవి కి ఒకటి, నాకు ఒకటి. పోనీ వాళ్లకు రెండు, నాకు ఒకటి ఇచ్చినా ఆడియన్స్ కు కొత్త కొత్త మ్యూజిక్ అందుతుంది. ఇది నా వరకు నేనే అనుకుంటాను. వాళ్లను అడగలేను" అంటూ మణిశర్మ తన మనసులోని బాధను బయటపెట్టారు. ప్రస్తుతం మణిశర్మ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఒకప్పటి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్, ఎంతోమంది హీరోలకు కెరీర్ బెస్ట్ ఆల్బమ్స్ ఇచ్చిన ఆయన.. ఇప్పుడు ఇలా ఛాన్సులు కోసం బాధపడడం... హార్ట్ టచింగ్ గా ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

వరుణ్ మిసెస్.. ప్రభాస్ టైటిల్!

మెగా హీరో వరుణ్ తేజ్ తో పెళ్లి తర్వాత లావణ్య త్రిపాఠి కొత్తగా ఇంకా ఏ సినిమాలకు కమిట్ అవ్వలేదు. త్వరలోనే సెకండ్ ఇన్నింగ్స్ ను షురూ చేసే ఆలోచనలో లావణ్య త్రిపాఠి ఉన్నట్లుగా తెలుస్తోంది. మెగా హీరో వరుణ్ తేజ్ తో పెళ్లి తర్వాత లావణ్య త్రిపాఠి కొత్తగా ఇంకా ఏ సినిమాలకు కమిట్ అవ్వలేదు. త్వరలోనే సెకండ్ ఇన్నింగ్స్ ను షురూ చేసే ఆలోచనలో లావణ్య త్రిపాఠి ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ అందాల రాక్షసి అంతకు ముందు ఓ వెబ్ సిరీస్ తో రాబోతుంది. లావణ్య త్రిపాఠి సినిమాలతోనే కాకుండా వెబ్ సిరీస్‌తో కూడా మెప్పించేందుకు సిద్ధం అన్నట్లుగా త్వరలో డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ద్వారా ఓ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ వెబ్ సిరీస్ కి సంబంధించిన పోస్టర్ ను విడుదల చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించారు. మిస్ పర్ఫెక్ట్ అంటూ లావణ్య త్రిపాఠి రాబోతుంది. ప్రభాస్ మిస్టర్ పర్ఫెక్ట్ ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు అదే తరహా టైటిల్ తో అందాల రాక్షసి వెబ్ సిరీస్ తో రాబోతున్న నేపథ్యంలో అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. లావణ్య త్రిపాఠితో పాటు అభిజిత్, అభిజ్ఞ ముఖ్య పాత్రల్లో కనిపించబోతున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో రూపొందిన ఈ కామెడీ వెబ్ సిరీస్ ని అతి త్వరలో హాట్ స్టార్ స్ట్రీమింగ్ చేయబోతుంది. మరో వైపు తమిళ్ లో కూడా లావణ్య ఒక సినిమాను చేసింది. ఆ సినిమా విడుదలకు

టాలీవుడ్ కాకపోతే బోలెడు

జెర్సీ సినిమాతో తెలుగు ఆడియన్స్‌ను పలకరించింది శ్రద్ధా శ్రీనాథ్. కానీ ఆ తర్వాత తెలుగు సినిమాలు పెద్దగా పట్టించుకోలేదు. ఇన్నేళ్ల తర్వాత తాజాగా సైంధవ్ సినిమాలో కనిపించబోతుంది. కన్నడ బ్యూటీ శ్రద్ధా శ్రీనాథ్ కల్ట్ క్లాసిక్ 'జెర్సీ' సినిమాతో తెలుగులో గుర్తింపు తెచ్చుకుంది. కానీ ఆ తర్వాత పెద్దగా తెలుగు సినిమాలు ఏం చేయలేదు. ఇప్పుడు సంక్రాంతికి విడుదలవుతున్న వెంకటేష్ 'సైంధవ్' చిత్రంలో శ్రద్ధ కీలక పాత్ర పోషించింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో తెలుగు సినిమాలు చేయకపోవడానికి గల రీజన్ చెప్పింది శ్రద్ధా. "నాకు స్క్రిప్ట్ నచ్చకపోతే సినిమా చేయను. నా స్టాండర్డ్స్ చాలా ఎక్కువ. జెర్సీ తర్వాత నేను చేసే సినిమా ఏదైనా సరే దాని కంటే ఎక్కువ ఉండాలి లేదా సమానంగా అయినా ఉండాలి. అంతేకానీ దాని కంటే తక్కువగా ఏ సినిమా చేయను. నిజానికి జెర్సీ తర్వాత నాకు చాలా ఆఫర్లు వచ్చాయి. కానీ అవన్నీ ఒకే మూస పద్ధతిలో ఉన్నాయి." అంటూ శ్రద్ధా చెప్పింది. "తల్లి పాత్రలు చేయడానికి కూడా నాకు ఓకే. కానీ అందులో ఎలాంటి గొప్పతనం లేకుండా జస్ట్ తల్లి క్యారెక్టర్ మాత్రమే అంటే నేను చేయను. నాకు సినిమాలు చేయడానికి చాలా ఇండస్ట్రీలు ఉన్నాయి. నాకు ఎప్పుడూ పని ఉంటుంది. కానీ వర్క్ కోసం ఏది పడితే అది చేసే వ్యక్తిని నేను కాదు. ప్రస్తుతం ఇండియన్ ఇండస్ట్రీ నుంచి చాలా అద్భుతమైన సినిమాలు వస్తున్నాయి. ఇంకా లెవెల్ అప్ కావాల్సిన సమయం వచ్చింది" అని శ్రద్ధా శ్రీనాథ్ చెప్పుకొచ్చింది. సైంధవ్ సినిమాతో... 2019లో వచ్చిన జెర్సీ పెద్ద హిట్ అయిన తర్వాత 2020లో 'కృష్ణ అండ్ హిజ్ లీల' సినిమా చేసింది శ్రద్ధా. ఇందులో డీజే టిల్లు ఫేమ్ సిద్ధు జొన్నలగడ్డతో జోడి కట్టింది. ఇక ఆ తర్వాత ఒక్క తెలుగు సినిమా కూడా చేయలేదు. అయితే ఇటీవల ఓటీటీ వేదికగా 'ఇరుగపట్రు' అనే తమిళ చిత్రంతో ఆడియన్స్‌ను పలకరించింది. విడాకులు తీసుకోవాలనుకుంటున్న జంటల మధ్య ఉండే సంఘర్షణను తెలియజేసి, వారి మధ్య ఉన్న ప్రేమను గుర్తిం చేలా చేసే ఈ పాత్రలో శ్రద్ధా జీవించేసింది. ఈ సినిమా ఓటీటీలో హిట్ అవ్వడంతో మరోసారి తెలుగులో ఆఫర్లు పెరిగాయి. కానీ శ్రద్ధా ఆచితూచి ప్రాజెక్టులు సెలక్ట్ చేసుకుంటుంది. అందులో భాగంగానే సైంధవ్ సినిమాకి ఓకే చెప్పింది.

డెవిల్ బాక్సాఫీస్.. అమెరికా లెక్కలిలా!

నందమూరి కల్యాణ్ రామ్ హీరోగా నటించిన డెవిల్ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే నందమూరి కల్యాణ్ రామ్ హీరోగా నటించిన డెవిల్ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. వరల్డ్ వైడ్ గా మొదటి రోజు ఈ సినిమా.. సాలిడ్ వసూళ్లు రాబట్టింది. కల్యాణ్ రామ్ కెరీర్ లోనే బెస్ట్ ఓపెనింగ్స్ అందుకున్న సినిమాల్లో ఒకటిగా డెవిల్ నిలిచింది. అయితే అమెరికాలో డెవిల్ మూవీ మంచి వసూళ్లు రాబడుతోంది. కల్యాణ్ రామ్ కెరీర్ లో యూఎస్ లో అత్యధిక గ్రాస్ సాధించిన రెండో చిత్రంగా నిలిచింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. యూఎస్ లో డెవిల్ మ్యానియా కంటిన్యూ అవుతున్నట్లు తెలిపింది. ఈ సినిమా విషయంలో ఫస్ట్ రోజు భిన్నమైన అభిప్రాయాలు వచ్చినప్పటికీ.. ఇప్పుడు జనాలకు నెమ్మదిగా ఎక్కుతున్నట్లుగా అనిపిస్తోంది. మెల్లగా వసూళ్లు పెరుగుతున్నాయి. గత శుక్రవారం (డిసెంబర్ 29) రిలీజైన డెవిల్ మూవీ నాలుగో రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.3.25 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇది తొలి రోజు కంటే కూడా ఎక్కువ కావడం విశేషం. నాలుగు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.15.5 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇందులో షేర్ కేవలం రూ.7.5 కోట్లు మాత్రమే. కిల్లర్ కి ఇన్ని రూపాలా అయితే రిలీజ్ కు ముందు డెవిల్ ఏకంగా రూ.20 కోట్ల బిజినెస్ చేసింది. ఆ లెక్కన డెవిల్ బ్రేక్ ఈవెన్ సాధించడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తోంది. హాలీడే సీజన్ ముగియడంతో కలెక్షన్లు పడిపోయే అవకాశం ఉంది. రెండో వీకెండ్ సమయానికి డెవిల్ అసలు ఎన్ని స్క్రీన్లలో ఉంటుందో కూడా చెప్పలేదు. ఆ తర్వాత వారం సంక్రాంతి సినిమాలు రిలీజ్ కు సిద్ధంగా ఉన్నాయి. దీంతో డెవిల్ కు నిరాశ తప్పేలా లేదు. భారీ బడ్జెట్ తో ఈ సినిమాను అభిషేక్ పిక్చర్స్ బ్యానర్ పై అభిషేక్ నామా ఈ చిత్రాన్ని నిర్మించడంతోపాటు దర్శకత్వం వహించారు. నిజానికి నవీన్ మేడారం చాలా వరకు కూడా సినిమాను చిత్రీకరించినా.. తర్వాత ప్రొడ్యూసర్ తో విభేదాల కారణంగా తప్పుకున్నారు. 2022లో బిగ్గెస్ట్ మూవీ హిట్ గా నిలిచిన బింబిసార తర్వాత కల్యాణ్ రామ్ నటించిన అమిగోస్ ఫ్లాప్ అయింది. ఇప్పుడు డెవిల్ తో మళ్లీ గాడిలో పడాలనుకున్న కల్యాణ్ రామ్ ఆశలు తీరేలా లేవు.

ది బెస్ట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్..!

తెలుగు ప్రేక్షకుల దగ్గర ఉన్న ఒక మంచి ఏంటంటే సినిమా నచ్చితే అందులో ఉన్న హీరో మనకు తెలిసిన వారా కాదా అనే భావన లేకుండా సినిమా హిట్ చేస్తారు. కొత్త వారిని ప్రోత్సహించడంలో తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు ముందుంటారు. అందుకే ఏడాదిలో తెలిసిన వారు స్టార్ సినిమాల కన్నా కొత్త వారితో చేసే ప్రయత్నాలే ఎక్కువ. ఈ క్రమంలో ప్రేక్షకులను మెప్పించడం కోసం శంకర్ డైరెక్షన్ ప్రణం దేవరాజ్ హీరోగా చేస్తున్న సినిమా శ్రీకారం చుట్టారు. ప్రణం దేవ రాజ్ హీరోగా శంకర్ డైరెక్షన్ లో పి.హరికృష్ణ గౌడ్ నిర్మిస్తున్న సినిమా నేడు ముహూర్త కార్యక్రమాలు జరుపుకుంది. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా హరి క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్ 1 లో తెలుగు, కన్నడ భాషల్లో ఈ సినిమా తెరకెక్కిస్తున్నారు. సినిమా ముహూర్త కార్యక్రమా నికి ఆకాష్ పూరీ గెస్ట్ గా వచ్చారు. ఆకాష్ పూరీ క్లాప్ కొట్టగా దేవరాజ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. తొలి సన్నివేశానికి తణికెళ్ల భరణి గౌరవ దర్శకత్వం వహిం చారు. ఈ సినిమాకు శేఖర్ చంద్ర మ్యూజిక్ అందిస్తు న్నారు. బాల సరస్వతి సినిమాటోగ్రఫీ గా పనిచేస్తున్నారు. ఇది నా మొదటి సినిమా.. అవకాశం ఇచ్చిన నిర్మాత హరి గౌడ్ గారికి ధన్యవాదాలు తెలిపారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో పూర్తి కుటుంబ కథా చిత్రంగా ఈ సినిమా వస్తుందని అన్నారు. సినిమా ఫస్ట్ షెడ్యూల్ ఈ నెల 3వ వారం నుంచి హైదరాబాద్, వైజాగ్ లో షూట్ చేస్తామని అన్నారు. సినిమా నిర్మాణం అంటే చాలా ప్యాషన్ ఉండాలి. అలాంటి ప్యాషన్ తో హరి గౌడ్ నిర్మాణం రంగలోకి వచ్చారు. అందుకు సంతోషంగా ఉందని అన్నారు తణికెళ్ల భరణి. దేవరాజు పాన్ ఇండియా యాక్టర్ ఎన్నో అవార్డులు సాధించారు. ఆయన వారసత్వాన్ని వాళ్ల అబ్బాయి ప్రణం దేవరాజ్ పుణికిపుచ్చుకుని ఈ రంగంలోకి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇప్పటికే కన్నడలో మంచి పేరు తెచ్చుకున్న ప్రణం దేవరాజ్ ఈ సినిమాతో తెలుగు లోకి వస్తున్నారు. శంకర్ చాలా ప్రతిభ వున్న దర్శకుడు. ఈ చిత్రం పెద్ద విజయం సాధించి అందరికీ పేరు ప్రతిష్టలు తీసు రావాలని అన్నారు తణికెళ్ల భరణి. కిల్లర్ కి ఇన్ని రూపాలా హీరో ప్రణం దేవరాజ్ మాట్లాడుతూ.. ఇది నా మూడో సినిమా. మంచి ఫ్యామిలీ ఎంటర్ టైన్మెంట్ తో వస్తున్న కథ ఇది. మంచి లవ్‌స్టోరీ, యాక్షన్‌తో వస్తుంది. మీ అందరి ప్రోత్సాహం కావాలని అన్నారు ప్రణం దేవరాజ్. దేవరాజ్ మాట్లాడుతూ.. శంకర్ అద్భుతమైన కథను రాసుకున్నారు. కథ బాగుంది..హరి గౌడ్ మంచి అభిరుచి ఉన్న నిర్మాత. మంచి టీం కలసి చేస్తున్న సినిమా తప్పకుండా పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది. ఈ సినిమాకు మీ అందరి ఆశీస్సులు ఉండాలని అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ.. ఇది మా మొదటి ప్రొడక్షన్. మమ్మల్ని ఆశీర్వదించడానికి వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు. మంచి కథతో వస్తున్నాం ప్రేక్షకులు ఆదరిస్తారని కోరుతున్నామని అన్నారు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.